

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 144 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం 19 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024

దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్

## వేగంగా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి



- నెక్స్ట్ జరేషన్ రిఫార్మ్స్‌పై మోడీ దృష్టి
- అత్యవసరంగా పలువురు మంత్రులతో సమావేశం
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సమయజ్యోతి):

వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భాగంగా ఇండియా నెక్స్ జనరేషన్ రిఫామ్స్‌కు సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హోం మంత్రి అమిత్‌షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి నితిన్ గడ్కరి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం ఇవ్వడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, గవర్నన్స్ పటిష్టత దిశగా వ్యూహాత్మక విధానాల రూపకల్పను ఉద్దేశించి ఈ సమావేశం నిర్వహించారు. ఈజీ ఆఫ్ లివింగ్, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సర్వతోముఖాభివృద్ధి దిశగా వివిధ రంగాల్లో వేగవంతమైన సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రధాని మోదీ వివరాలు వెల్లడించారు. నెక్స్ట్ జనరేషన్ రిఫామ్స్ కోసం రోడ్‌మ్యాప్ తెచ్చేందుకు జరిపిన సమావేశానికి అధ్యక్షత వహించానని, అన్నిరంగా ల్లోనూ వేగవంతమైన సంస్కరణలు తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి భారత్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా భారత్ చేరుకున్న నేపథ్యంలో మోదీ సమావేశం ప్రాధాన్యత సంచరిచుకుంది. అమెరికాతో వాణిజ్య సంబధాల్లో అనిశ్చితి, బీజింగ్, మాస్కోలతో వాణిజ్య సంబంధాలు పెంచుకునేందురు భారత్ ప్రయత్నిస్తున్న క్రమంలో కూడా ఈ సమావేశానికి ప్రాధాన్యతం ఏర్పడింది.



భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా

## హైదరాబాద్

### అవార్డుపొందిన సినీ ప్రముఖులకు సిఎం సన్మానం

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను అందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యంమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు. మరిన్న మంచి చిత్రాలురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల గణన

- సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం
- సచివాలయం ఎదురుగా సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు.

## అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు



- గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన
- అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు.

మిగతా 2 లో

## కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

- 2027 నాటికి సాకారమయ్యేలా కృషి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

2లో



## ఇదో చెత్త సర్కార్

### ప్రభుత్వంపై కెటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు-దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.



## ఆదిలాబాద్ జిల్లా అతలాకుతలం

### సముద్రాన్ని తలపిస్తున్న జిల్లా కేంద్రం

### ఇళ్లలోకకి నీరు చేరడంతో జనం యాతన

ఆదిలాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

భారీ వర్షలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా అల్లకల్లోలం అయిపోయింది. ఎప్పుడూ లేని వాన.. ఎన్నడూ చూడని వరద.. జిల్లాను ముంచేసింది. రోడ్లపై నదులు ప్రవహిస్తున్నాయి. ఊర్లన్నీ చెరువుల్లా మారిపోయాయి. ఇళ్లలోకి వరద నీరు చేరుకుని ఇంట్లో ఫర్నీచర్, కూరగాయలు, బియ్యం, బట్టలూ.. ఇలా అన్నీ నీళ్ల పాలయ్యాయి. ఇంటా బయట మోకాలి ఎత్తు నీళ్లు చేరుకోవడంతో ఏం చేయాలో.. ఎటుపోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అదిలాబాద్ జిల్లా అతలాకుతలం అయ్యింది. ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షానికి సోమవారం జిల్లా కేంద్రం సముద్రాన్ని తలపిస్తోంది. పట్టణంలో కాలనీలన్నీ జలమయం అయ్యాయి.

మిగతా 2 లో

# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

## గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సమయజ్యోతి):

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధాని తో పంచుకున్నారు. యాత్ర విజయవంతంపై మోదీ ఆయన్ను అభినందించారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.యాక్సియం-4 మిషన్‌లో భాగంగా జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్‌ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.

# భారీ వర్షాలు కురిసే ఛాన్స్

## అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది.

మొదటిపేజీ తరువాయి

# ఆదిలాబాద్ జిల్లా అతలాకుతలం

## సముద్రాన్ని తలపిస్తున్న జిల్లా కేంద్రం

## ఇళ్లలోకకి నీరు చేరడంతో జనం యాతన

ఆదిలాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

భారీ వర్షలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా అల్లకల్లోలం అయిపోయింది. ఎప్పుడూ లేని వాన.. ఎన్నడూ చూడని వరద.. జిల్లాను ముంచేసింది. రోడ్లపై నదులు ప్రవహిస్తున్నాయి. ఊర్లన్నీ చెరువుల్లా మారిపోయాయి. ఇళ్లలోకి వరద నీరు చేరుకుని ఇంట్లో ఫర్నీచర్, కూరగాయలు, బియ్యం, బట్టలూ.. ఇలా అన్నీ నీళ్ల పాలయ్యాయి. ఇంటా బయట మోకాలి ఎత్తు నీళ్లు చేరుకోవడంతో ఏం చేయాలో.. ఎటుపోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అదిలాబాద్ జిల్లా అతలాకుతలం అయ్యింది. ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షానికి సోమవారం జిల్లా కేంద్రం సముద్రాన్ని తలపిస్తోంది. పట్టణంలో కాలనీలన్నీ జలమయం అయ్యాయి. పట్టణంలోని దోబి కాలనిలో ఇండ్లలోకి భారీగా చేరిన వరదనీరు చేరుకుంది. వరదనీటిలో పర్నిచర్, తిండిగింజలు అన్నీ మునిగి పోయాయి. దీంతో నిత్యావసర వస్తువులకు ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. ఆహార పదార్థాలు వరద నీటిలో కూరుకుపోవడంతో ఆకలికి అలమటిస్తున్నారు. అదుకోవాలని అధికారులను కోరుతున్నారు. మరోవైపు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలకు వాగులు, వంకలూ పొంగి పొర్లుతున్నాయి. ఉట్నూర్ మండల కేంద్రంలో ఎడతెరిప లేకుండా కురుస్తున్న వర్షాని శంభు మత్తడిగూడ ప్రాజెక్టు పొంగి ప్రవహిస్తోంది. రాకపోకలన్నీ నిలిచిపోయాయి.

# వనదుర్గామాత ఆలయం చుట్టూ మంజీరా ప్రవాహం

## భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్నవాగులు,వంకలు

## నిండుకుండలా శ్రీరామ్‌సాగర్ జలాశయం ..గేట్లు ఎత్తివేత

## మహారాష్ట్రలో జగిత్యాల వాసుల గల్లంతు

## ములుగు ఏజెన్సీలో భారీ వర్షాలు..నిండిన లక్నవరం చెరువు

## అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

భారీ వర్షాలతకు తోడు ఎగవ నుంచి వస్తున్న వరదతో నిజామబాద్ జిల్లాలోని శ్రీరామ్‌సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,091 అడుగులు కాగా.. ప్రస్తుతం 1088 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 72.23 టీ-ఎంసీలుగా నమోదైంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే మహారాష్ట్రలోని ఉద్గిర్ వద్ద జగిత్యాల జిల్లా వాసులు గల్లంతయ్యారు. వీరు మహారాష్ట్రకు వెళ్లి తిరిగివస్తుండగా.. కారు వరద నీటిలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో నలుగురు గల్లంతవగా.. ఓ బాలుడి ఆచూకీ లభ్యమైంది. మిగతా వారికోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. బాధితులను హసీనా, సమీనా, ఆఫ్రీన్‌గా గుర్తించారు. ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయిలో ఎడతెరిపి లేకుండా వాన దంచికొడుతోంది. కుండపోత వర్షంతో రోడ్లపై వరద పెద్ద ఎత్తున ప్రవహిస్తోంది. మంగపేటలో 19 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. పలు కాలనీలు, ఇళ్లలోకి వరద నీరు చేరింది. వెంకటాపురం శివాలయం వీధిలో రోడ్లు జలమయమయ్యాయి. మంగపేటలో పంట పొలాలు నీట మునిగాయి. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క సూచించారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. అన్నదాతల ఆశలకు జీవం పోస్తూ.. లక్నవరం జలాశయం మత్తడి పోస్తుంది. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్నవరం జలాశయం పూర్తిస్థాయిలో అయిదు అంగుళాల మేర మత్తడి పోస్తుంది. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టానికి మించి వరద ప్రవాహం ఎగువ ప్రాంతం నుంచి వస్తుండడంతో జలాశయం మత్తడి పరవళ్లు తొక్కుతోంది. మొన్నటి వరకు చుట్టు-పక్కల ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా.. గోవిందరావుపేట మండలంలో ఆశించిన మేర వర్షపాతం నమోదు కాలేదు. సాగు నీటి అవసరాలు తీరుస్తున్న లక్నవరం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టాన్ని దాటింది. దీంతో దీని కింద ఉన్న 13 వేల ఎకరాల ఆయకట్టుకు భరోసా ఏర్పడింది. కాకతీయుల కాలంలో రైతుల సాగు నీటి అవసరాలకు కోసం నిర్మించిన ఈ జలాశయం ఊహించని రీతిలో ఇప్పుడు పర్యాటకులకు స్వర్గధామంలా విలసిల్లుతోంది. సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతో సందర్శకులను మరో లోకంలో విహరింపజేస్తూ.. సంభ్రమాశ్చర్యాలకు లోను చేస్తుంది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్ పల్లిలో కట్టు కాల్వ తెగిపోయింది. దీంతో పట్టణంలోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. మరోవైపు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని వట్టూర్, కిష్టాపూర్, వెంకటాయపల్లి, గుండ్రెడ్డిపల్లి, హల్దీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మనోహరాబాద్ మండలం రామాయపల్లి వద్ద జాతీయ రహదారిపై నీరు చేరడంతో పోలీసులు వాహనాలు దారి మళ్లించారు. ఎంపీడీవో, పోలీసు స్టేషన్లలకు వెళ్లే రహదారిపై ఉధృతంగా వరద ప్రవహిస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వర్షం నీరు చేరడంతో సిబ్బంది, స్థానికుల సహాయంతో బయటకు వచ్చారు. మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం సమీపంలో ఉన్న మంజీరా ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాలు, వరద కారణంగా ఎగువ ఉన్న సింగూర్ జలాశయంలో నీటిమట్టం పెరిగింది. దీంతో అధికారులు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీరు చేరడంతో మంజీరా నదిలో వరద ప్రవాహం పెరిగింది. ఈ క్రమంలో ఏడుపాయల ఆలయం వద్ద నదీ పాయ ఉధృతంగా ప్రవహిస్తోంది. అందుకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి రమణీయత కలిగిన పాండవలంక జలపాతం పర్యటకులను కనువిందు చేస్తోంది. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామ శివారులోని రామగిరి ఖిల్లా గుట్టలను ఆనుకొని పాండవలంక జలపాతం ఉంది. పాండవులు వనవాసం చేసిన సమయంలో ఇక్కడ కొన్ని రోజులు నివాసం ఉన్నట్లు- ఆనవాళ్లు ఉన్నాయి. పాండవులు జలకాలాడేందుకు ఈ జలపాతాన్ని ఏర్పాటు- చేసుకున్నట్లు- చరిత్ర చెబుతోంది. ఇలాంటి ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పాండవలంక జలపాతాన్ని సందర్శించేందుకు పర్యటకులు భారీగా వస్తున్నారు. కొండల్లోంచి జాలు వారుతున్న జలపాతం వద్ద చిన్నా పెద్దా అనే తేడా లేకుండా సందడి చేస్తున్నారు. భారీ వర్షాలతో నల్లగొండ జిల్లాలోని డిండి జలాశయం నిండుకుండలా పరవళ్లు తొక్కుతూ కనువిందు చేస్తున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి దుందుభి వాగు ద్వారా నల్గొండ జిల్లా డిండి జలాశయానికి వరద కొనసాగుతోంది. అదంతా స్పిల్‌వే, మత్తడి, ఎడమ కాల్వ ప్రధాన తూముల ద్వారా దిగువకు దూకుతోంది. సమీపంలోని వంతెనపై ప్రయాణించే వారంతా కాసేపు ఆగి.. జలసౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మేడ్చల్ నుంచి గౌడవెల్లి రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మూడు చింతలపల్లి ఉద్దెమర్రి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఎవరూ అటు- వైపు వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. లక్ష్మాపూర్ అలుగు పారి ప్రవహిస్తోంది. అలియాబాద్ మున్సిపాలిటీ- పరిధిలోని రామాలయం వద్ద రహదారిపై నుంచి వాగు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పోలీసులు వాగుల వద్దకు వెళ్లవద్దని ప్రజలను హెచ్చరించారు.

మొదటిపేజీ తరువాయి

# దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క కోరారు.బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటు-కు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు. సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు.ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు-, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టు-బడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి, వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టు-కొని కాపాడాలి అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# రామంతపూర్ ఘటనపై భట్టి దిగ్భ్రాంతి

## తీవ్రంగా కలచివేసిందని ప్రకటన

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

ఉప్పల్ పీఎస్ పరిధిలోని రామంతపూర్ గోకులే నగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి శోభాయాత్ర సందర్భంగా జరిగిన దుర్ఘటనపై డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనకు గల కారణాలపై సిఎండి ముషారఫ్ ఫారుకి ద్వారా ఆరా తీశారు. ఈ ప్రమాదంలో అయిదుగురు మరణించడం, మరికొంతమంది గాయపడటం దురదృష్టకరమన్నారు. ఈ సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటు-ంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని సూచించారు.

మొదటిపేజీ తరువాయి


# కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

## 2027 నాటికి సాకారమయ్యేలా కృషి

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.



# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

## గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన

## అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించ బోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురా బోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ పక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకు రాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# నిండుకుండలా తలపిస్తున్న ఎగువ మానేరు ప్రాజెక్టు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

భారీ వర్షాల కారణంగా పరివాహక ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటితో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల వద్ద గల ఎగువ మానేరు ప్రాజెక్టు నిండుకుండలా తలపిస్తుంది. ప్రాజెక్టు నీటిమట్టం 1479.25/1482.50 అడుగులకు చేరింది. 1080 క్యూసెక్కుల వరదనీరు వస్తుండడంతో మరో 24 గంటల్లో ప్రాజెక్టు నీటిమట్టం పూర్తిస్థాయికి చేరే అవకాశం ఉందని యంత్రాంగం అంచన వేస్తున్నది.



# యూరియా కోసం క్యూలైన్ లో పాదరక్షలుపెట్టిన రైతులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.

ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా కోసం వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు క్యూలైన్ లో వారి పాదరక్షలు పెట్టి వర్షంలో తడుస్తూ గంటల తరబడి నిరీక్షించారు. వరుస క్రమంలో ఎరువుల కోసం పెట్టిన పాదరక్షలు నావి ముందంటే నావి ముందు అంటూ రైతులు ఘర్షణ పడ్డారు. పంటకు సారి పడిన ఎరువుల దొరకపోవడం తో చాల మంది రైతులు తీవ్ర ఇబ్బదులకు గురయ్యారు.



# యూరియా సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలి

## : మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వీసీ ద్వారా కలెక్టర్లతో సమావేశం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. సోమవారం ఆయన, హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ నుంచి ఎస్పీ మహేష్ బి గితే వ్యవసాయ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్, రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు. లిసీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ,లి రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కొరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో



రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్ధవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.

### అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు..

జిల్లాలో యూరియా కేంద్రాల వద్ద యూరియా పంపిణీ సమయాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన వ్యవసాయేతర పనులకు వాడిన వారి సమాచారం వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ అందించాలని సూచించారు.యూరియా అక్రమ రవాణా జరగకుండా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు కూలిన ఇల్లు

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 18 బజార్ హత్నూర్

సిరికొండ మండల కేంద్రనికి భారీ వర్షాలకు రుద్రరపు ప్రవీణ్ కుమార్ సిరికొండ కారోబారి ఇల్లు కూలిపోయినది చూసిన వెంటనే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్ ఇమామ్ స్థానిక ఎమ్మార్వో కి సమాచారం ఇవ్వడంతో ఆర్ ఐ రాజేశ్వర్ అమూల్ కు పంపించారు వారు వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు వంట సరుకులు బట్టలు తదితర సామాగ్రి లకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు

# శిథిలావ్యస్థలో ఉన్న పాఠశాలను పరిశీలించిన తహసీల్దార్ శ్రీనివాస్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ....నారాయణ పేట జిల్లా

శిథిలావ్యస్థలో ఉన్న పాఠశాలను సోమవారం మండల తహసీల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు.మండలంలోనిగురుజాల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తహసీల్దార్ మరియు ఆర్ ఐ లు తనిఖీ చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ గత నాలుగు ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు భవనం పై కప్పు నుండి నీరు పడుతుంది. కాబ్బటి ఏ విద్యార్థిని కూడ పంపవదని ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ కు తెలిపాడు. అదేవిధంగా ఎప్పుడు కోలుతుందో తెలియదు జాగ్రత్తగా ఉండాలని బిల్డింగ్ చుట్టూ కంచే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పరిశీలన భాగంగా ఆర్ ఐ లు మదన్మోహన్ రెడ్డి,శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, గ్రామస్తులు రవి పాటిల్,సంతోష్ పాటిల్ పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఆవిష్కరణ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని సోమవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని అ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ వైస్ ఎంపీపీ లింగంపల్లి ఎల్లా గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆంజనేయరావు సెస్ మాజీ డైరెక్టర్ విజయ రామారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్రావు, బిజెపి మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసు, గౌడ సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు..

## నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో సోమవారంసర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ హాజరై పాపన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం

## సంపాదకీయం

# పార్లమెంట్‌లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి !

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాటయ్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా దమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగానలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగు తోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయమున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్క రించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్ధం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు,పాదయాత్రలు వంటివన్నీ పాతపద్ధతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే.

# ఆత్మకూరు లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి 73వ జయంతి వేడుకలు.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.

ఆత్మకూరు మండల కేంద్రం లో మాజీ ఎమ్మెల్యే స్వర్గయ కొత్తకోట దయాకర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తకోట స్నేహా సిద్ధార్థ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల సమర్పించి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేయడం జరిగినది. సూరంపల్లి వారి కాంప్లెక్స్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి దయాకర్ రెడ్డి అభిమానులు పాల్గొనడం జరిగింది, కార్యక్రమంలో రామ లక్ష్మారెడ్డి బాలకృష్ణారెడ్డి జగదభి రామిరెడ్డి, కట్టెల మండి రాములు, రవీందర్ రెడ్డి, రాములు, ఉంద్యాల జైపాల్ రెడ్డి,ఎస్టీ డి. శ్రీనివాసులు కొత్తూరు వెంకటేష్ కొత్తూరు సత్యం, కోట్ల వెంకటేష్, పిన్నంచర్ల వెంకటేష్,జూరాల కుమార్ తిరుపతయ్య గౌడ్, గాలి పంపు శ్రీనివాస్, గొల్ల రామకృష్ణ, మేడపల్లి నరసింహులు గౌడు, ఆంజనేయులు గౌడు, చిన్నరాయుడు, తిప్పడంపల్లి నారాయణ, మాకం రాములు, శీల బలరామ్, వి. కుమార్, చింతకుంట వాజీర్ బాబు, చంద్ర ఘడ్ రవీందర్ రెడ్డి, గొల్ల శివ, సూరి, గోపాన్ పేట్ శ్రీనివాస్ రెడ్డి, అమరచింత తిరుమలేష్, బుచ్చిరెడ్డి తో పాటు వివిధ మండలాల నుంచి దయాకర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 2న మద్దులేశ్వరి మాత ఉత్సవాలు.




సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమర చింత మున్సిపాలిటీ లోని భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నూతన పద్మశాలి కార్యవర్గ మొదటి సమావేశం ఏర్పాటు అయింది.ఈ సందర్భంగా పద్మశాలి కుల దైవం అయిన శ్రీ మాతా మద్దులేశ్వరి ఉత్సవాలు సెప్టెంబర్ 2 న జరుపుటకు కార్యవర్గ సభ్యులు తీర్మానం చేయడం జరిగింది అని పద్మశాలి సంఘం అధ్యక్షులు పారుపల్లి సత్యన్న తెలిపారు.ఈ నెల 26 న ,మంగళవారం రోజు అమ్మ వారి బండారు,సెప్టెంబర్ 1 సోమవారం పానక ఫలహారం ఉంటాయన్నారు. కార్యక్రమమునకు సంబంధించిన కరపత్రాలు పద్మశాలి ఇంటింటికి పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.ప్రధాన కార్యదర్శి జన్ను నాగరాజు,కోశాధికారి గోపి సభ్యులు శ్రీకాంత్, సీతారాములు,సతీష్, రాజేందర్,చింతన్న,పెద్దలు దేవరకొండ లచ్చన్న,చింతన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా

## ఎమ్మెల్సీ అంజిరెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

పటాన్చెరు నియోజక వర్గం లో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం పట్టణంలో ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజిరెడ్డి గృహానికి సోమవారం కేంద్ర రైల్వే బోర్డు మాజీ చైర్మన్ కృష్ణదాస్ ను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు అంజిరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి బీజేపీ బలోపేతానికి మీలాంటి వాళ్ళ పర్యటనలు కార్యకర్తలకు మనోబలం కలిగిస్తాయని అన్నారు అంజిరెడ్డి కార్యకర్తలను ఆయనకు పరిచయం చేశారు ఈ సందర్బంగా కృష్ణదాస్ మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి కలిసి కట్టుగా అందరూ కృషి చేయాలని కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఉపాధ్యక్షులు ముత్తిరెడ్డి ప్రతాపరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరు రాజశేఖర్ రెడ్డి పత్రి రామకృష్ణ కార్యదర్శి రాజు రాథోడ్ సదాశివపేట పట్టణ అధ్యక్షులు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు



# 2 కోట్ల 75 లక్షల రూపాయలతో గల్లి గల్లికి సిసి రోడ్లు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

పారిశ్రామికవాడగా పేరొందిన బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్దంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారుబొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీ శక్తి ఎంక్లేవ్ శ్రీ రామ్ నగర్ కాలనీ విఘ్నేశ్వర కాలనీ బీరప్ప బస్తి జ్యోతి నగర్ మల్లన్న బస్తి బాలాజీ నగర్ ఓల్డ్ విలేజ్ తదితర కాలనీలలో 2 కోట్ల 75 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు స్థానిక నాయకుల ద్వారా నిరంతరం సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు భవిష్యత్తులోనూ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి సీనియర్ నాయకులు చంద్రారెడ్డి హనుమంత్ రెడ్డి కమిషనర్ కిషన్ మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ సాగంటి మంజులకు "పద్మ చక్ర అవార్డు"

సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ

హనుమకొండ గోపాలపురానికి చెందిన లెక్చరర్, సామాజిక వేత్త, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు, పెయింటింగ్ ఆర్టీస్ట్ ఐన డాక్టర్ సాగంటి మంజులకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ తెలుగు హాస్య నటులు మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక "పద్మ చక్ర-2025 అవార్డు" ని హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఆదివారం సాయంత్రం అందించారు... 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా సంగీత, సాహిత్య, సామాజిక, విద్య, చిత్ర కళా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మంజులకు ఈ అవార్డు ని ఇవ్వడం సంస్థ కు గర్వకారణం అని, తన వల్ల చాలా మంది చిన్నారులు చిత్ర కళలో రానిస్తున్నారని, తెలుగు సాహిత్యం లో తనదైన శైలి లో కవితలు రాసి చైతన్య పరుస్తూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తూ, ఉపాధ్యాయ విద్య కళాశాలలో ఎందరో ఉపాధ్యాయులను తయారు చేస్తున్న మంజులకు అవార్డు ఇవ్వడం సంతోషమని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజు అభినందించారు... మంజుల మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల సంతోషిస్తూ, సమాజం పట్ల, కళల పట్ల నా బాధ్యత మరింత పెరిగిందని, మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే దిశగా ప్రోత్సాహిస్తున్న సంస్థ బాద్యులకు, బాబు మోహన్ కి ఆమె




కృతజ్ఞతలు తెలిపారు.మంజులకు అవార్డు రావడం పట్ల తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు

# కెజిబివి పాఠశాలలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 18 బజార్ హత్నూర్

నేరడిగొండ మండల కేంద్రంలో గల కెజిబివి పాఠశాలలో నిర్వహించిన బంజారా తీజ్ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో కలిసి తీజ్ తెంపి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో కలిసి సాంప్రదాయ పాటలపై ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ అందరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని భారీ వర్షాల కారణంగా జాగ్రత్తలు సైతం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి ఉపాధ్యాయులు విద్యార్థులు మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, తుల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శివారెడ్డి, దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, జాధవ్ మహేందర్, సాబ్లే ప్రతాప్, సాబ్లే సంతోష్, మేర్సింగ్ తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలో భారీ వర్షాలు..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 18.

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇళ్ల చుట్టూ చెత్త, నిల్వ నీరు ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇప్పటికే గ్రామంలో జ్వరాల బారిన పడిన వారి వివరాలు, అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం : జిల్లా కలెక్టర్

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, ఆగస్టు 18.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్దార్ పాపన్న గౌడ్ సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, వర్గ భేదాలు లేకుండా సమానత్వాన్ని నమ్మిన పాపన్న గౌడ్ బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి విశేష కృషి చేశారని తెలిపారు. రైతుల హక్కుల కోసం పోరాడి, ప్రజల్లో ఆత్మగౌరవం, ధైర్యస్ఫూర్తి నింపారని, పాపన్న గౌడ్ పేరు నేటికీ సమానత్వం, పోరాటస్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, డిటిఓ సరోజ, గౌడ సంఘం నాయకులు ముష్కం రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలు..

## విజేత జట్లకు బహుమతుల పంపిణీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్

అదిలాబాద్ జిల్లాలో ఐదవ తెలంగాణ సీనియర్ బేస్ బాల్ మహిళల, పురుషుల పోటీలు నిర్వహించి, విజేత జట్లకు ముఖ్యఅతిథి రాష్ట్ర బెస్ బాల్ జనరల్ సెక్రెటరీ శ్వేత చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. నిజామాబాద్, హైదరాబాద్ జట్ల ఫైనల్ మ్యాచ్ ను వర్షం కారణంగా రెండు జట్లను జాయింట్ విన్నర్ లుగా ప్రకటించారు. జిల్లా మహిళలకు ప్రథమ స్థానం, పురుషుల విభాగంలో నిజామాబాద్ జట్టు తృతీయ స్థానం సాధించింది. ఈ టోర్నమెంట్లో సుద్దపల్లి గురుకుల విద్యార్థిని లిఖిత బెస్ట్ క్యాచర్ అవార్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాలా శ్రీనివాస్ జిల్లా బెజ్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, ట్రెజరర్ డా.కే.కృష్ణ, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు హన్మంత్ రెడ్డి, మల్లేష్ గౌడ్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, గంగామోహన్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, జాయింట్ సెక్రెటరీ సుజాత, నవీన్, జోష్ణ, నర్మద, అకాడమీ కోచ్ నరేష్, మౌనిక, అనికేత్ పాల్గొన్నారు.






# గణేష్ మండపాల నిర్వాహకులకు సీఐ అవగాహన

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ పోలీస్ స్టేషన్ లో సోమవారము సీఐ కే శ్రీధర్ రెడ్డి, ఎస్సై శైలేందర్ తో కలిసి, గణేష్ మండపాల నిర్వాహకులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఆన్ లైన్ లో నమోదు, డీజేలా నిషేధం, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా కార్యదర్శికి సన్మానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ


బాల్కొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉత్తమ గ్రామపంచాయతీ కార్యదర్శి అవార్డు గ్రహీత బాల్కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి ను ఎంపీడీవో సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ గంగా మోహన్, సీనియర్ అసిస్టెంట్ సుమతి, జూనియర్ అసిస్టెంట్, హేమలత,టైపిస్టు శ్రావణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు రేణుక, వనిత, దేవేందర్, రాజ్ కుమార్, రవి, వికాస్, మరియు ఈ పంచాయతీ ఆపరేటర్లు అశోక్ స్వామి పాల్గొన్నారు.



# రాష్ట్ర జైన్ డైరెక్టర్ జెడి ఆదర్శ పాఠశాల సందర్శన

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

రాష్ట్ర జైన్ డైరెక్టర్ జెడి దుర్గాప్రసాద్, బాల్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించిమధ్యాహ్న భోజనం, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, ఆన్లైన్లో జరుగుతున్న ఖాన్ ఆకాడమీ, ఫిజిక్స్ వాలా తరగతులను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, ఉపాధ్యాయులు గణేష్, సుకుమార్, శ్రీనివాస్ రాజ్, దత్తాద్రి, రవి, శ్రావణి, విగ్నేష్, పాల్గొన్నారు



# న్యూసెన్స్ కేసులో నిందితుడికి జైలు శిక్ష

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ పోలీస్ స్టేషన్లో న్యూసెన్స్ చేసిన ముప్కాల్ గ్రామానికి చెందిన అర్ధాపూర్ సాయినాథ్ అనే వ్యక్తిని సోమవారము ఆర్మూరు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సమక్షంలో హాజరుపరచగా, న్యాయమూర్తి నిందితుడికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించారని ఎస్సై శైలేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు లింగా గౌడ్, మండల యువసేన ఉపాధ్యక్షులు కోల నవీన్ గౌడ్, సభ్యులు సంజీవ్ గౌడ్, సంతోష్ గౌడ్, రాజేందర్ గౌడ్, వెంకట్ గౌడ్, వై రామ గౌడ్, కట్టెల శ్రీనివాస్ గౌడ్, బోత్ నారా గౌడ్ అంజా గౌడ్, సైదుగారు శ్రీనివాస్ గౌడ్, సాగర్ గౌడ్, రమేష్ గౌడ్, సతీష్ గౌడ్, కిషన్ గౌడ్, నర్సా గౌడ్ పాల్గొన్నారు





# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ వార్డు మెంబర్ కుమ్మరి బాలస్వామి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త, మాజీ వార్డు మెంబర్ కుమ్మరి బాలస్వామి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన సమయ జ్యోతి న్యూస్ ప్రతినిధులతో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నేను అహర్నిశలు శ్రమించానని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించకుండా నిన్న మొన్న ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీ లో వచ్చిన వారికి మార్కెట్ కమిటీ లో డైరెక్టర్లుగా అవకాశం ఇచ్చారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిగా భావించి ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం రాత్రి అనక పగలనక కష్టపడ్డానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడి నుండి నేను స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కె.వీరారెడ్డి రెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షుడు కె. ప్రశాంత్ రెడ్డి వర్గానికి చెందిన వారని నాకు అడుగడుగునా అవమానాలు జరిగావని అన్నారు. మనస్థాపన గుర్తైన నేను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశానని అన్నారు.



# బీజేపీ బూత్ సంపర్క్ అభియాన్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం జాలాల్ పూర్ గ్రామంలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు అంబటి నవీన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికి తరలి వెళ్లి, బీజేపీ బూత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. 11 సంవత్సరాల పాలనలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జాలాల్ పూర్ బూత్ అధ్యక్షులు జక్క శ్రీనివాస్, బీజేపీ బాల్కొండ మండల ప్రధానకార్యదర్శి జమిలిగిరి సాయికిరణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు బూసం సత్యనారాయణ, నాయకులు దికొండ రాజు, తోపారం అశోక్, దికొండ శ్రీనివాస్, అద్వానీ, ముత్యాల నందిన్, శేరియాల జగన్, సుంకం శ్రీనివాస్, ఉట్నూర్ రాంకిషన్, రవీందర్, మల్లయ్య, మగ్గిడి లింగం, నరసింహ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : ఎస్పీ డా. జి.జానకి షర్మిల

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 18**

గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని నిర్మల్ జిల్లా పరిధిలో గణేష్ మండపాలు సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ తరఫున ఎస్పీ మండపాల నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేశారు.

పోలీసు అనుమతి కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

ప్రతి గణేష్ మండప నిర్వాహకులు పోలీసు అనుమతి కోసం తప్పనిసరిగా అప్లై చేసుకోవాలి.

గణేష్ ప్రతిమ ఎత్తు, మండపం ప్రదేశం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం వంటి వివరాలతో తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

https://policeportal.tspolice.gov.in/index.htm

రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు ఆన్‌లైన్‌లో అనుమతులు జారీ చేస్తారు.

అనుమతి పత్రం, QR కోడ్, పోలీస్ సూచనలు మండపం వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాలి.

భద్రతా చర్యలువిద్యుత్ కనెక్షన్ విద్యుత్ శాఖ అనుమతితో మాత్రమే తీసుకోవాలి.

నాణ్యత గల వైర్లు వాడి షార్ట్‌సర్క్యూట్‌కి అవకాశం లేకుండా చూడాలి.

మండపం వద్ద ఫ్లెక్సీలలో కమిటీ సభ్యుల పేర్లు, బాధ్యత వహించే వారి ఫోన్ నంబర్లు తప్పనిసరిగా ఉంచాలి.

నిమజ్జన సమయంలో ప్రతి ప్రతిమకు కనీసం 5 మంది బాధ్యత వహించే సభ్యులు ఉండాలి.

శబ్ద కాలుష్యం నివారణలో భాగంగా కేవలం రెండు స్పీకర్లు మాత్రమే ఉపయోగించాలి.

వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా శబ్ద పరికరాలు పరిమితంగా వాడాలి.

మండపంలో ప్రతిరోజు 24 గంటలు ఒక వాలంటీర్ తప్పనిసరిగా ఉండాలి.

అగ్ని ప్రమాద నివారణ చర్యగా నీటి బకెట్లు, ఇసుక బస్తాలు తప్పనిసరిగా ఉంచాలి.

నిషేధిత కార్యకలాపాలు

మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు, అసభ్యకర నృత్యాలు, ఇతర మతాలను కించపరిచే ప్రసంగాలు లేదా పాటలు పూర్తిగా నిషేధం.

మండపం వద్ద పోలీస్ తనిఖీల కోసం పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలి.



సందేహాస్పద అంశాలపై అప్రమత్తత

అనుమానాస్పద బ్యాగులు, సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనపడితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.

నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని గణేష్ మండప నిర్వాహకులు పై సూచనలు పాటించి, గణేష్ నవరాత్రులు శాంతియుతంగా జరగడానికి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తున్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి.- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**






తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున,రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా గణపతి మండప నిర్వహ కమిటీ సభ్యులు మరియు హిందూ ఉత్సవ సమితి సభ్యులతో సమన్వయ సమావేశాన్ని జిల్లా పోలీసు యంత్రాంగం సోమవారం రోజు స్థానిక పట్టణంలోని తానిషా గార్డెన్ నందు ఏర్పాటు చేయడం జరిగింది.మొదటగా వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి స్తోత్రాన్ని పటిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మండప నిర్వహణ కమిటీలు సభ్యులకు పలు సూచనలు చేశారు.స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ కాలం నందు బాలగంగాధర్ తిలక్ భారతీయులందరూ ఐక్యమత్తంగా ఉండడానికి స్థాపించిన ఈ గణపతి విగ్రహాల ఏర్పాటు అనే పండుగ,ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని మండప నిర్వహణ కమిటీ సభ్యులను ఉద్దేశించి పలు సూచనలు చేయడం జరిగిందన్నారు.మండప నిర్వహణ కమిటీ సభ్యులకు ఆన్లైన్ నందు రిజిస్ట్రేషన్ చేసుకుని వివరాలను నమోదు చేయాలని సూచించారు.తద్వారా ఏర్పాటు చేయవలసిన బందోబస్తు కేటాయించవలసిన పోలీసు సిబ్బంది నిమర్జనం ఏర్పాట్లకు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్టు తెలిపారు.గ్రామాలలో సాధ్యమైనంతవరకు ఒకే గణపతి మండపం ఏర్పాటు చేసే విధంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఉన్న భావాన్ని తెలియజేయాలన్నారు.గతంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని,నూతనంగా ఏర్పాటు చేసే వారికి అనుమతులు లేవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణం,జైనథ్,ఇచ్చోడ,గుడిహత్నూర్ మండలాలలో ఏర్పాటు చేయనున్న గణపతి మండప నిర్వాహక కమిటీ సభ్యులు అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్,ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి,పట్టణ సిఐలు బి సునీల్ కుమార్,కె నాగరాజు,రూరల్ సీఐ కె ఫణిదర్,జైనథ్ సిఐ డి సాయినాథ్,ఇచ్చోడ సీఐ బండారి రాజు,ఎస్సైలు సిబ్బంది,హిందు ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు బొంపల్లి హనుమాన్లు,హిందూ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లిగణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారికి ఆదిలాబాద్ జిల్లా పోలీసుల సూచనలు :లి వినాయక విగ్రహ ప్రతిష్టాపనకు %ష్ట్రజూం://జూశీశ్రీఱఎవజూశీఠ్ఱశ్రీ.ంజూశీశ్రీఱఎవ.స్త్రశీఙ.ఱఅ/ఱఅవఞ.ష్ట్రఎ% ద్వారా గణేష్ మండపం వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.అందువలన పోలీసు పెట్రోలింగ్ భధత మరియు పోలీసు పికెట్ డ్యూటీలు వేయుటకు సులభంగా ఉంటుంది మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నివారించవచ్చున్నారు.గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు.గణేశుని మండపాల వద్ద 24 గంటలు కనీసం ముగ్గురు వాలంటీర్లు విగ్రహంతో పాటు ఉండాలన్నారు.జంతువులు మరియు కోతులు లోనికి రాకుండా చూసుకోవాలని చెప్పారు.గణేశుని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు.విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టరాదని తెలిపారు.వినాయక మండపం ఏర్పాటులో అన్ని మన్నికవున్న వస్తువులనే వాడాలని,ప్రజల తాకిడి,వర్షం పడితే నీళ్ల నిలవడం,గాలి వీచినపుడు ఇబ్బంది కలగడం,కూలిపోకుండా చూడటం వంటి బాధ్యతను కమిటీ సభ్యులు చూసుకోవాలని ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.విద్యుత్ శాఖ నుండి పవర్ సప్లయ్ మరియు రక్షణకు సంబంధించిన సూచనలు తీసుకోవాలని,విద్యుత్ కనెక్షన్లు,లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను,పరికరాలను వినియోగించాలని,ప్రమాదము జరగకుండా చూసుకోవాలన్నారు.మండపాల పైభాగంలో నీరు పడినా కిందకు జారిపోయే పట్టాలతో కప్పాలని,ప్రజలకు ఇబ్బంది కలిగే విధముగా దారిలో మండపాలు ఏర్పాటు చేయరాదన్నారు.ప్రైవేట్ ల్యాండ్ అయినచో మండపాలు ఏర్పాటు చేసే స్థలానికి యజమాని పర్మిషన్ తీసుకోవాలన్నారు.రాత్రి 10 గంటల తరువాత మైక్,సౌండ్ సిస్టమ్ ఉపయోగించి ప్రజలకు,ఇతరులకు ఇబ్బందులు చేయకూడదని సూచించారు.మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదని,అలాగే జూదాన్ని నిర్వహించరాదని,బలవంతపు చందాలు తీసుకోరాదని తెలిపారు.గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలని,ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు.మండపాల వద్ద ఎలాంటి టపాసులు కాల్చరాదని,పెద్ద పెద్ద శబ్దాలతో డిజెలు ఏర్పాటు చేయకూడదన్నారు.అత్యవసరం అయితే డైల్ 100కు కాల్ చేయాలని తెలిపారు.వినాయకుని ఉత్సవాలను అందరూ భక్తిశ్రద్ధలతో మరియు సమైక్యంగా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.భక్తులు సందర్శించుకునేటపుడు క్యూలైన్ విధానం సరిగ్గా వుండే విధంగా చూసుకోవాలన్నారు.వినాయక చవితి నిమజ్జనం రోజున రంగులు చల్లడానికి అనుమతులు లేవన్నారు.ప్రతి గణపతి మండపం వద్ద అగ్ని ఆర్పడానికి కావలసిన నీరు,ఇసుక లాంటివి ఏర్పాటు చేయాలన్నారు.కంటికి ప్రమాదంగా ఉండేటువంటి లైట్లకు డీజేల వద్ద ఉండే లైట్లకు అనుమతులు లేవని,రంగురంగుల పేపర్లను చల్లె పరికరాలకు కూడా అనుమతులు లేవని తెలిపారు.గణపతి ఏర్పాటు పేరుతో జరిగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు.

# బోనాల ఉత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయం బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి సీఐ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు సత్యనారాయణ నరసింహ నవీన్ కుమార్ గ్రామ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలోని గీత పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ, జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గౌడ సంఘ%శీ% అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు, సంఘం నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు కమలాకర్ గౌడ్, సెక్రటరీ అంజన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, లచ్చన్న గౌడ్, కేశం శ్రీలన్ గౌడ్,అక్కల,నర్సింహులు గౌడ్, కేశవులు గౌడ్, పురుషోత్తం గౌడ్ రాజేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మార్క వెంకటయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ రవికాంత్, రాఘవేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు.. సునీల్ కుమార్ రెడ్డి నివాళులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రం పాండురంగ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించగా, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఉద్యమ చరిత్రను గుర్తుచేసి కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణి' కి 152 విన్నపాలు

**హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):**

సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 152 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 55 విన్నపాలు రాగా,జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో కలిపి మొత్తం 97 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 44, సికింద్రాబాద్ జోన్ 18 , శేరిలింగంపల్లి జోన్ లో 18, ఎల్బీనగర్ జోన్ 8, చార్మినార్ జోన్ లలో 7 , ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు. ??జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సి ఈ సహదేవ్ రత్నాకర్, అడిషనల్ కమిషనర్ లు వేణుగోపాల్ సత్యనారాయణ, పంకజ,మంగతాయారు, సుభద్ర, అదనపు సిసిపిలు గంగాధర్, వెంకన్న, ప్రదీప్ , రంజిత్ , డిప్యూటీ- సిఈఓ లు సంపద ,పనస రెడ్డి, పి వి రావు, ఈ ఈ లు పి వి రవీందర్ రాజేశ్వర్ రావు మమత, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, జాయింట్ కమిషనర్ లు మోహన్ రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సిఇసిపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

## కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సమయజ్యోతి):

ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు. ఇలాంటి చర్యను బిజెపి కూడా అంగీకరించదు. ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాహుల్ తదితరులు చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలు ఉంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసారు. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశంసన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. ఓటు- చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టు-పట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

# వేములవాడలో భక్తుల రద్దీ

వేములవాడ,ఆగస్ట్18(సమయజ్యోతి):

రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రం వేములవాడలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో భారీగా భక్తులు బారులుతీరారు. ఈ నేపథ్యంలో గర్భాలయంలో ఆర్జిత అన్న పూజల సేవలను అధికారులు రద్దుచేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు వేచిఉండటంతో స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతున్నది. తెల్లవారుజామునే రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. కోడె మొక్కులు తీర్చేందుకు పలువురు ముందుకు వచ్చారు.

# ఓబుళాపురం మైనింగ్ కేసు

## మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు- సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు- జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు- అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

# యూరియా కోటా కోసం కాంగ్రెస్ ఎంపిల ఆందోళన

## బిజెపికి 8మంది ఎంపిలున్నా లాభం లేదన్న మల్లు రవి

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సమయజ్యోతి):

రాష్ట్రానికి ఇవ్వాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వాలంటూ పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలందరు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు కోరినప్పటికీ కేంద్రం జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రైతులు ఇప్పటికే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తున్నారని.. రాష్ట్ర సమస్యను లేవనెత్తాలనుకున్నప్పుడల్లా పార్లమెంట్ వరుసగా వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి రాష్ట్రం కోసం ఏం చేస్తున్నారని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ఎరువుల రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా అపాయిం-టె-÷-మంట్ కోరినట్లు- వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఫెర్టిలైజర్స్ స్టాండింగ్ కమిటీ-లో యూరియా విడుదల చేయాలని కోరుతామని ఎంపీ మల్లు రవి అన్నారు. అపాయిం-టె-÷-మంట్ ఇవ్వకపోతే నడ్డా కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సైతం కేంద్రమంత్రి నడ్డాకు ఇచ్చే లేఖను అందజేస్తామని పేర్కొన్నారు. రామగుండంలో ఫెర్టిలైజర్ కంపెనీ ఉంటే ఢిల్లీ నోయిడాలో కూర్చొని అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.

# కోట శ్రీనివసారావు సతీమణ మృతి

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):


దివంగత నటుడు కోట శ్రీనివాసరావు ఇంట మరో విషాదం నెలకొంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సతీమణి రుక్మిణి సోమవారం కన్నుమూశారు. కోట శ్రీనివాసరావు జులై 13న తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయన ఇకలేరన్న వార్త మరువక ముందే కోట సతీమణి మృతి చెందడం కుటుంబ సభ్యులతో పాటు-, అందరినీ కలచివేస్తోంది. కోట నట జీవితంలో పడి కుటుంబాన్ని సరిగా పట్టించుకోలేకపోయానని అనేకసార్లు పంచుకున్నారు. షూటింగ్స్ ఉండి నెలకో, రెండు నెలలకో ఓసారి ఇంటికి వచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. తన పిల్లలు చిన్నతనంలో అచ్చటా ముచ్చట పెద్దగా చూసుకుంది లేదని బాధపడ్డారు. ఇక పిల్లలు చదువుకుని బుద్ధిమంతులవడానికి తన సతీమణితో పాటు- ఇతర కుటు-ంబ సభ్యులే కారణమని తెలిపారు. కోట శ్రీనివాసరావుకు ఓర్పు ఎక్కువని, అందరితోనూ సరదాగా ఉంటారని రుక్మిణి ఓ సందర్భంలో పంచుకున్నారు.

# యూరియా కొరతపై కాంగ్రెస్ వాయిదా తీర్మానం

## కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సమయజ్యోతి):

దేశవ్యాప్తంగా మరోమారు యూరియా కొరతల ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు రాష్టాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. రైతుల క్యూలో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. అయితే రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా యూరియా కొరత తీవ్ర దుమారం రేపుతుంది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివక్షత చూపిస్తూ.. యూరియా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తుంటే.. అధికారంలో ఉన్న నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నాయి. ఏది ఎలా పోయినా.. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నది వాస్తవం. అది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమో, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమో తెలియక రైతులు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంటు-లో తెలంగాణ కాంగ్రెస్ ఏంపీలు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మాన ప్రతిపాదనను లోకసభ సెక్రటరీ జనరల్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఇంకా 6.60 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉందని చామల పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కొరత ఏర్పడినట్లు- ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతుల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నట్లు- ఎంపీ చామల



కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత ఏర్పడి రాష్ట్రంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు- వెల్లడించారు. జూన్‌లో రావాల్సిన నైరుతి రుతుపవణాలు ముందుగానే ఈ ఏడాది మే 26న రాష్ట్రానికి వచ్చాయని, దాని వల్ల పంటలు వేయడం మొదలుపెట్టిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో ఆ ప్రభావం పంటలపై తీవ్రంగా పడుతోందని వివరించారు. రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత అంశాన్ని లేవనెత్తేందుకు తనకు అనుమతి ఇవ్వాలని చామల కిరణ్ కుమార్ కోరారు. ఈ యూరియా కొరత రైతన్నల వర్షాకాల పంట కలలను చిదిమేయకముందే పరిష్కారం అవుతుందని ఆశిద్దాం.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు

రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి

బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన



పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సైలెంట్‌గా వాహన లైఫ్‌టాక్స్ పెంపు

## జివో 53 విడుదల....14నుంచే పెంచిన టాక్స్ అమలు

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

తెలంగాణ ప్రభుత్వం వాహనాలపై లైఫ్‌టాక్స్ పెంచింది. ఆగస్టు 14 నుంచి కొత్త రేట్లు- అమల్లోకి వచ్చాయి. రవాణా, రోడ్లుభవనాల శాఖ జారీ చేసిన జీఓ నెం.53 ద్వారా మోటార్ వాహనాల పన్ను చట్టం, 1963లోని షెడ్యూల్స్‌లో మార్పులు చేసింది. ఈ మేరకు రెండు, మూడు, నాలుగు చక్రాల నాన్-ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు పెరిగిన లైఫ్‌టాక్స్ వసూలు చేయనుంది. తాజా నిర్ణయం ప్రకారం, రూ.50 వేలు లోపు ధర కలిగిన రెండు చక్రాల వాహనాలపై ఇప్పుడు 9 శాతం పన్ను విధించనున్నారు. రూ.50 వేలు నుంచి ఒక లక్ష వరకు ఉన్న బైకులపై 12 శాతం పన్ను యథాతథంగా కొనసాగుతుంది. ఒక లక్ష నుంచి రెండు లక్షల మధ్యలో ఉన్న వాహనాలపై 15 శాతం, రెండు లక్షలకు పైబడిన వాటిపై 18 శాతం లైఫ్‌టాక్స్ వసూలు చేస్తారు. ఉదాహరణకు రూ.1.10 లక్షల బైక్ కొంటే ఇంతకుముందు రూ.13,200 పన్ను ఉండగా, ఇప్పుడు అది రూ.16,500కి పెరిగింది. నాన్-ట్రాన్స్‌పోర్ట్ నాలుగు చక్రాల వాహనాలపై కూడా ప్రభుత్వం భారీగా పన్ను పెంచింది. ఐదు లక్షలలోపు ధర కలిగిన కార్లపై 13 శాతం, పది నుంచి ఇరవై లక్షల మధ్య కార్లపై 18 శాతం, ఇరవై నుంచి యాభై లక్షల మధ్య వాహనాలపై 20 శాతం, యాభై లక్షలకు పైబడిన లగ్జరీ కార్లపై 21 శాతం లైఫ్‌టాక్స్ అమల్లోకి తెచ్చారు. అదనంగా కంపెనీల పేరుతో కొనుగోలు చేసే వాహనాలు, రెండో వాహనాలపై మరింత ఎక్కువ పన్ను విధించనున్నారు. కొన్ని కేటగిరీలలో ఇది 25 శాతం వరకు ఉండొచ్చు. అయితే విద్యుత్ వాహనాలకు మినహాయింపు ఇచ్చి వాటిపై ఎలాంటి లైఫ్‌టాక్స్ వసూలు చేయరని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ రాయితీ 2026 డిసెంబర్ 31 వరకు కొనసాగనుంది. ఈ పెంపుతో ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.4,350 కోట్ల ఆదాయాన్ని లైఫ్‌టాక్స్ రూపంలో సమీకరించనుందని అంచనా. కానీ ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. పేద, మధ్యతరగతి వర్గాలపై ఇది మరింత భారమని, చిన్న వ్యాపారులు, రైతులు నష్టపోతారని ఆయన వ్యాఖ్యానించారు. కార్లపై అదనంగా 20 నుంచి 25 వేల రూపాయల వరకు భారం పడుతుందని ఆయన ఉదహరించారు. ఇక ఆటోమొబైల్ రంగం ప్రతినిధులు కూడా ఈ పెంపు పండుగ సీజన్ సేల్స్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

**అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్**

**ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి**

**ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**

**5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం**

**ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

**ఘటన దురదృష్ణకమన్న కెటిఆర్, కవిత**

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు– వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు– మరొకరు ఉన్నట్లు– గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు– అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు– వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు– ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు– చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు– చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ–ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు– ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు–ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# కూకట్‌పల్లిలో దారుణ హత్య

## ఒంటరి బాలికను హత్య చేసిన దుండుగుల

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు. కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీ–న చేరుకున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటు–ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు– అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు– సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# రామంతాపూర్ సందర్శించిన విదుత్యశాఖ సిఎండి

## కేబుల్ వైర్ల వల్లే ప్రమాదం జరిగినట్లు అంచనా

## ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనపై విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ స్పందించారు. రామంతాపూర్ ఘటన బాధాకరం..కేబుల్ వైర్ల వల్లే ఈ ఘటన జరిగిందని ప్రాథమిక అంచనాకు వచ్చాం. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం..డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్కతో చర్చించి మృతులకు, గాయాలైన వారికి నష్టపరిహారం విషయం పై చర్చిస్తాం అన్నారు. ఘటనాస్థలిని ఆయన సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. రామంతాపూర్ విద్యుత్ షాక్ తర్వాత..ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన సీఎండీని స్థానికులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది..తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడినుంచి కదిలేది లేదని పట్టు–బట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సోమవారం తెల్లవారు జామున జరిగిన శ్రీ కృష్ణాష్టమిసందర్భంగా గోఖలేనగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. రథానికి కట్టినజీపు పాడవడంతో స్థానికులు, భక్తులు రథాన్ని లాగుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ క్రమంలో యాత్ర సాగుతుండగా చాలా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు ఒక్కసారిగా శోభాయాత్ర రథానికి తాగడంతో విద్యుత్ షాక్ తగిలింది. రామంతాపూర్ లో ఉద్రిక్తత నెలకొంది.. రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన విద్యుత్ శాఖ సీఎండీని స్థానికులు అడ్డుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడినుంచి కదిలేది లేదని పట్టుబట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గోఖలే నగర్ లో గత కొంతకాలంగా విద్యుత్ సమస్యలు ఉన్నాయని, విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. సోమవారం తెల్లవారు జామున జరిగిన శ్రీ కృష్ణాష్టమిసందర్భంగా గోఖలేనగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. రథానికి కట్టినజీపు పాడవడంతో స్థానికులు, భక్తులు రథాన్ని లాగుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ క్రమంలో యాత్ర సాగుతుండగా చాలా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు ఒక్కసారిగా శోభాయాత్ర రథానికి తాగడంతో రథంపై ఉన్న దాదాపు డజన్ మందికి విద్యుత్ షాక్ తగిలింది. స్పాట్ లో ఐదుగురు మృతిచెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆస్పత్రికి తరలించారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మృతిచెందారు.

# చేనేతలపై జిఎస్టీని ఎత్తేయండి

## జిఎస్టీతో కుదేలయిన చేనేత రంగం-ప్రధాని మోడీకి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. జిఎస్టీ భారంతో చేనేత కుదేలయ్యిందన్నారు. చేనేతలను ఆదుకునేందుకు ప్రోత్సహించాల్సి ఉందన్నారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటం తోపాటు– నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 మంది చేనేత కార్మికులు, 34,569 మంది అనుబంధ కార్మికులు ఈ రంగంలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్‌లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు–న్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది.

# ఎపి నుంచి తిరిగి వస్తున్న వాహనాలు

## విజయవాడ రహదారిపై ట్రాఫక్ జామ్

హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):

విజయవాడ–హైదరాబాద్ నేషనల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. వీకెండ్ ముగియడంతో ప్రజలు తిరిగి పట్నం బాట పట్టారు. ఈ క్రమంలో ఏపీ నుంచి వేల సంఖ్యలో వాహనాలు హైదరాబాద్ వైపు వస్తుండడంతో విజయవాడ– హైదరాబాద్ హైవేపై, టోల్‌ఎ÷–లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగింది. చిట్యాల మండలం పెద్దకాపర్తి దగ్గర ÷–లఫైఓవర్ పనులు జరుగుతుండటంతో పెద్దకాపర్తి నుంచి చిట్యాల వరకు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో టోల్‌ఎ÷–లాజాల వద్ద మరిన్నీ బూత్‌లను ఓపెన్ చేశారు. హైవే పై భారీగా వాహనాల రద్దీ నెలకొనడంతో ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇందులోనే వర్షం కురుస్తుండటంతో వారి తిప్పలు మరింత ఎక్కువయ్యాయి.

## గొర్రెల కాపరులను రక్షించిన అధికారులు

కామారెడ్డి,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం చెట్లూరుగ్రామంలో భారీ వరద నీటిలో చిక్కుకుపోయిన నలుగురు మనుషులు మరియు 656 గొర్రెలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం రక్షించింది. గొర్రెలను మేపడానికి వెళ్లిన కాపరులు గొర్రెలతో సహా వరదనీటిలో చిక్కుకు పోయారు. అనూహ్యంగా వరద రావడంతో వారు చిక్కుకున్నారు. దీంతో సమాచారం అందుకున్నకలెక్టర్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, వారిని రక్షించారు.

## మూసీలోకి దూకడంతో కొట్టుకుపోయిన యువకుడు

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

నగరంలోని చాదర్‌ఘాట్ బ్రిడ్జి పైనుంచి గుర్తుతెలియని యువకుడు మూసీ నదిలోకి దూకాడు. టీ–ఎస్ 11 ఎఫ్ఏ 4052 బైక్‌ను బ్రిడ్జిపై పార్క్ చేసి దూకినట్లు– ప్రత్యక్షసాక్షులు తెలిపారు. నదిలో నీరు అధికంగా ఉండటంతో వరద ప్రవాహానికి యువకుడు కొట్టు–కుపోయాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గాలింపు చర్యలు చేపట్టారు. మూసీలోకి దూకిన యువకుడిని మందుగుల్ల కిరణ్‌గౌడ్‌గా ప్రాథమికంగా గుర్తించారు. అయితే ఆత్మహత్యకోసమే దూకి ఉంటాడని భావిస్తున్నారు.

# గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

## కేంద్రం నిధులు సకాలంలో అందేలా చర్యలు

## అధికారులతో సమీక్షలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):



గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే దిశగా చర్యలు చేపడతామని, విద్యా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన సచివాలయంలో శాఖపరమైన సమీక్షా సమావేశం నిర్వహిం చడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరపున సామాజిక సంక్షేమ శాఖకు అందాల్సిన నిధుల విషయమై సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మరియు సామాజిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతో కలిసి నిధులపై విస్తృత చర్చ జరిపి, అన్ని అంశాలను సమగ్రంగా సమీకరించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించ డానికి నివేదిక సిద్ధం చేసినట్టు– మంత్రి గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో దీనిపై సమీక్ష చేయకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాక పేద ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నష్టపోయాయని తెలిపారు. అలాగే, మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత ఒక దాని తర్వాత ఒకటి సమీక్షిస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుబాటులోకి తేవాలి అనే అంశంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటున్నానని తెలిపారు. అలాగే, గురుకులాల్లో డైటింగ్ విషయంలో నాణ్యత ఉండాలని, దానికి కావాల్సిన నిధులు ప్రభుత్వం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను ప్రత్యక్షంగా సమర్పించి, రాష్టానికి రావాల్సిన నిధులు త్వరితగతిన పొందేలా కృషి చేస్తామని మంత్రి అన్నారు.

# చిరంజీవితో ఫిలిం ఫెడరేషన్ సభ్యుల భేటీ

## సమ్మెపై చర్చించిన నేతలు

హైదరాబాద్,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

వేతనాలు పెంపుకోసం గత 15 రోజులుగా సమ్మెచేస్తున్న సినీ కార్మికులు చిరంజీవితో భేటీ అయ్యారు. నిర్మాతలు, ఫెడరేషన్ మధ్య చర్చలు సఫలం కావడం లేదు. ఈ అంశంపై సోమవారం ఫిలిం ఫెడరేషన్ సభ్యులు చిరంజీవితో భేటీ– అయ్యారు. తమ సమస్యలను చిరంజీవికి చెప్పుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు– జరిగిన భేటీ–లో కార్మిక సంఘాల సమస్యలను విన్నారు చిరంజీవి. ఫెడరేషన్ కు ఏ సమస్యలు ఉన్నా తన వద్దకు రావాలని చిరంజీవి చెప్పినట్లు– ఫెడరేషన్ సభ్యులు తెలిపారు. మళ్లీ మంగళవారం కూడా మరోసారి భేట కానున్నారు. దీనికి తోడు ఫెడరేషన్ సభ్యులు జనరల్ మీటింగ్ ఏర్పాటు–చేసుకోనున్నట్లు– తెలిపారు. ఆ తర్వాత ఫిలింఛాంబర్, ఫిలిం ఫెడరేషన్ సభ్యులను కలిపి చిరంజీవి మీటింగ్ ఏర్పాటు– చేయనున్నట్లు– తెలిపారు. 24 యూనియన్ల సర్వసభ్య సమావేశం ఏర్పాటు– చేస్తాం అంటే పెట్టుకోండని చిరు ఓకే చెప్పినట్లు– తెలిపారు. ఫెడరేషన్ నిర్ణయాలు, చర్చలు, డిమాండ్లు కార్మికుల అందరికీ తెలియాల్సిన అవసరం ఉన్నందున మీటింగ్ పెట్టు–కొమ్మని సూచించినట్లు– చెప్పారు. మరోవైపు ఛాంబర్ నుంచి కూడా పిలుపు వచ్చిందని అన్నారు. కోసం కొట్లాడుతున్నాం.. మాకు 30 శాతం వేతనాలు పెంచుతారని ఆశిస్తున్నాం.. కార్మికుల సమస్యలను నిర్మాతలు అర్థం చేసుకోవాలి.. అని అన్నారు ఫెడరేషన్ సభ్యులు. తమ సమస్యలను ప్రశాంతంగా విన్న చిరు.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారని అన్నారు. మరో రెండు రోజుల్లో చిరంజీవి ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

## రాధాకృష్ణన్‌కు లోకేశ్ అభినందనలు

న్యూఢిల్లీ,ఆగస్ట్ 18(సమయజ్యోతి):

ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి లోకేశ్ ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న లోకేశ్.. కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా ఎంపీలతో కలిసి ఆయన్ను కలిశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైనందుకు రాధాకృష్ణన్‌కు లోకేశ్ అభినందనలు తెలిపారు. ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ పేరు ఖరారైన నేపథ్యంలో ఆయన గురించి వార్తలు గూగుల్ ట్రెండ్స్‌లో ట్రెండింగ్‌లో ఉన్నాయి.

# యూరియా,ఇతర ఎరువుల లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ముఖ్య కార్యదర్శి రామకృష్ణ

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

యూరియా,ఇతర ఎరువుల లభ్యత పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావ్ కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లు సీపీ/ఎస్పీ,డిఏఓ,డీసీఓ మార్కెటింగ్ ఆఫీసర్,జిఎండిఐసి సంబంధిత అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ రోజు వరకు 28,816 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందనీ,ప్రస్తుతం జిల్లాలో 1965 మెట్రిక్ టన్నుల యూరియా,మార్కెఫెడ్, సొసైటీలు ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో గలదు.రైతులు యూరియా అందుబాటు గురించి ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.ఇంకొక ముఖ్య గమనిక ఏంటంటే యూరియాని ఎవరైనా గాని పక్క రాష్ట్రాలకు వ్యవసాయనికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించినట్లు దృష్టికి వస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కనుక తమ యొక్క పట్టా పాస్ బుక్ అనుగుణంగా మాత్రమే యూరియాని కొనుగోలు చేయాలని,యూరియాని ఒకేసారి కాకుండా,ధఫ దఫాలుగా వాడాల్సి ఉంటుంది కావున ఈ దఫా కు అవసరమైన యూరియా మాత్రమే కొనుగోలు చేయవలసిందిగా కోరారు.తర్వాత దపాలకు అవసరమైన యూరియాను రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందనీ జిల్లాలో ఎలాంటి యూరియా కొరతలేదు కనుక రైతులు తమ సమీపంలో గల ప్రాథమిక సహకార సంఘానికి గాని,తమ మండలంలోని ప్రైవేట్ ఎరువుల దుకాణం వద్ద గాని యూరియాని తీసుకొని అవసరం మేరకి వాడాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో ఇప్పటి వరకూ యూరియా ముగింపు నిల్వలు ప్రైవేట్ దుకాణాలలో 241.775 మెట్రిక్ టన్నులు ఉండగా ప్యాక్ లలో 120.376 మెట్రిక్ టన్నులు ఉందని తెలిపారు. జిల్లాలో అధిక వర్షాలు కురిసిన నేపథ్యంలో పంట ఎదుగుదల కొరకై నానో యూరియాను వాడాలని జిల్లా రైతాంగానికి సూచనలు చేశారు.అంతకుముందు వ్యవసాయ అవసరాల కోసం కేటాయిస్తున్న యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు స్పష్టం చేశారు.సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్,సంచాలకులు గోపి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,పోలీస్ కమిషనర్లు,ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఆయా జిల్లాలలో అందుబాటులో ఉన్న యూరియా ఎరువుల నిల్వలు,పంపిణీ తీరుతెన్నులను సమీక్షిస్తూ,కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.వ్యవసాయ,ఇతర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించుకుని,ఎక్కడ కూడా యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని మంత్రి సూచించారు. ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించి సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడం వల్ల అన్ని రకాల పంటలను రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏకకాలంలో సాగు చేస్తున్నారని అన్నారు.దీంతో గత సంవత్సరంతో పోలిస్తే,ఈ సీజన్ లో ఇదే సమయానికి ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలను ఎక్కువ మొత్తంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు.అయితే,అనేక కారణాల వల్ల కేంద్రం నుండి రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు రాష్ట్రానికి రావడం లేదని,కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇంకనూ రావాల్సి ఉందని మంత్రి





వివరించారు.దీనిని దృష్టిలో పెట్టుకుని అందుబాటులో ఉన్న ఎరువులను, ప్రత్యేకించి యూరియా నిల్వలను సజావుగా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్దంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు హితవు పలికారు.యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు.ప్రతి జిల్లాలోని ఆయా మండలాల వారీగా సహకార సంఘాలు,ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం పరిశీలన చేస్తూ,అవసరం ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేయాలని సూచించారు.ఎక్కడ కూడా యూరియా స్టాక్ లేదనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా,వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు.ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ,వారిలో నమ్మకాన్ని పెంపొం దించాలని సూచించారు. యూరియా అక్రమ రవాణా జరగకుండా,వ్యవసాయేతర అవసరాలకు వినియోగించకుండా కోళ్ల ఫారాలు,పేపర్ మిల్లులు,ఆయా పరిశ్రమలలో తనిఖీలు జరపాలని ఆదేశించారు.పొరుగు రాష్ట్రాలకు ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ లను నెలకొల్పి,యూరియా ఎరువులు దారి మళ్ళకుండా చూడాలన్నారు.అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ విషయంలో పోలీసు శాఖ కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.అదే సమయంలో యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా,ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ట్రైనీ కలెక్టర్ సలోని ఛాబ్రా,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి,జిల్లా సహకార శాఖ అధికారి మోహన్ సింగ్,మార్కెటింగ్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండల్లా ప్రాజెక్టులు

## జలకళను సంతరించుకున్న జలాశయాలు

## కాళేశ్వరం అవసరం లేదని గుర్తు చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,ఆగస్ట్18(సమయజ్యోతి):**

కాళేశ్వరం ప్రాజెక్టు అవసరం లేదని మరోమారు ప్రభుత్వం తెలిపింది. ఇదో నిరర్థక ప్రాజెక్ట్ అని పరోక్షంగా తెలియచేసింది. ఇందులో నీళ్లు లేకున్నా.. మేడిగడ్డ ఆనకట్ట కుంగినా, అన్నారం, సుందిళ్లలో నీటిని ఆపకున్నా వర్షాలతో గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ జలకళ సంతరించు కున్నాయని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు వివిధ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నిండటంతో ఉత్తర తెలంగాణలో వరద కాల్వలతోపాటు– మిడ్ మానేరు, ఎల్‌ఎండీలో క్రమంగా నీటి నిల్వలు పెరుగు తున్నాయని తెలిపింది. మహారాష్ట్ర, ఎగువన గోదావరి పరివాహకంలో కురిసిన వర్షాలతో ఎస్సారెస్పీకి మూడు రోజులుగా ఇన్ ఫ్లో కొనసాగుతోంది. సోమవారం మధ్యాహ్నం లక్షా 25వేల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో ఉండగా.. ఔట్ ఎ÷–లో 76,867 క్యూసెక్కులకు పైగా ఉంది. కాకతీయ కాల్వకు 5,000 క్యూసెక్కులు, ఎస్సారెస్పీ నుంచి 18 వేల క్యూసెక్కుల నీటిని ఇందిరమ్మ వరద కాల్వ ద్వారా మిడ్ మానేరుకు వదులుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వ 18.92 టీ–ఎంసీలకు చేరుకొంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వ సామర్థం 20.175 టీ–ఎంసీలు. ఎల్లంపల్లి గరిష్ట నీటిమట్టం 148 మీటర్లు కాగా.. ప్రస్తుతం 147.55 మీటర్ల వద్ద నీటిమట్టం ఉంది. ఎస్సారెస్పీ పరివాహకంలో కురిసిన వర్షాలతో 48,293 క్యూసెక్కుల ఇన్ ఎ÷–లో ఉంది. ప్రాజెక్టు నుంచి హైదరాబాద్ తాగునీటితో పాటు– ఎన్టీపీసీకి నీటిని విడుదల చేస్తున్నారు. నంది పంప్ హౌస్‌కు 6,300 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆగస్ట్ 13 నుంచి అయిదు రోజులుగా ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు 4.12 టీ–ఎంసీల నీటిని వదిలారు. మిడ్ మానేరు జలాశయంలో 10.81 టీ–ఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుత నీటి మట్టం 309.63 మీటర్లు ఉండగా.. అది 311.14 మీటర్లకు చేరితే నీటినిల్వ 13.13 టీ–ఎంసీలకు చేరుతుంది. అప్పుడు ఒక పంప్ ఆన్ చేయటం వీలవుతుందని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ఉన్న ఇన్ ఫ్లో ప్రకారం ఆగస్ట్ 20వ తేదీ నుంచి పంపింగ్ ప్రారంభించే అవకాశాలున్నాయని నీటిపారుదలశాఖ ఇంజినీర్లు తెలిపారు. మిడ్ మానేరు నుంచి నాలుగు పంపులు రన్ చేయాలంటే నీటినిల్వ 25.77 టీఎంసీలకు చేరాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మొత్తంగా కాళేశ్వరం లేకున్నా యధావిధిగా నీటి ప్రాజెక్టుల్లో నీరు ఉందని తెలిపింది. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోయాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తున్న వేళ ప్రభుత్వ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# భారీగా అల్ప్రాజోమ్ పట్టివేత

**అనకాపల్లి,ఆగస్ట్ 18(సమయజ్యోతి):**

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో భారీగా అల్ప్రాజోలం పట్టుబడింది. 8 మందిని అరెస్టు చేసిన డీఆర్ఐ అధికారులు.. రూ. 23.88 కోట్ల విలువ చేసే 119.4 కిలోల అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నారు. ఓ గోదాంలో తయారు చేసి డెలివరీకి సిద్ధంగా ఉన్న అల్ప్రాజోలంను నిందితుల నుంచి కస్టమర్లు కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడకు చెందిన డీఆర్ఐ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో వీరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టు–కున్నారు. అల్ప్రాజోలంతోపాటు– 87.8కిలోల ముడి సరకును కూడా డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్18(సమయజ్యోతి):**

మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను అని మోడీ ట్వీట్ చేశారు.



# 2040 నాటికి చంద్రుడిపై అడుగు

## జాబిల్లిపై త్రివర్ణ పతాకం ఎగరవేస్తాం - లోక్‌సభలో శుభాంశు శుక్లాపై మంత్రి వెల్లడి

## బీహార్‌పై చర్చించాలంటూ విపక్షాల వాకౌట్

**న్యూఢిల్లీ,ఆగస్ట్18(సమయజ్యోతి):**

భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో 2040లో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ప్రసంగించారు. శుభాంశు శుక్లా యాత్ర విజయవంతం కావడంతో పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్ట బోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు– పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తికాక ముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని.. ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయో గాలను నిర్వహించారన్నారు. సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్థవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.

# బీహార్ వ్యవహారంపై సమాధానం లేని సిఇసి

## దాటవేత, ఎదురుదాడి

## సమాధానాలు సరికాదు

## బిజెపికి బీ టీమ్‌గా ఎన్నికల సంఘం మారింది

## విపక్షాల ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్18(సమయజ్యోతి):**

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీ ఆరోపణలపై ఎన్నికల సంఘం సరైన సమాధానాలు ఇవ్వలేకపోయిందని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. అభిశంసనపై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించాయి. ఈ మేరకు విపక్ష నేతలు మీడియాతో మాట్లాడారు. అంతకుముందు వీరు ఈ అంశంపై చర్చించారు. అయితే ఈసీ తన బాధ్యతల నుంచి తప్పించుకుంటోందని ఆరోపించాయి. ఓట్ల చోరీ ఆరోపణలపై ఆదివారం నాటి ఈసీ సమావేశంపై ప్రతిపక్ష నేతలు మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్రలో పెద్దసంఖ్యలో ఓటర్లను చేర్చడం, మహదేవపురలో ఓటర్ల జాబితాలో లోపాలు, పోలింగ్ పక్రియ వీడియో డేటా తొలగింపు వంటి అంశాలపై ఎన్నికల సంఘం మౌనంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ విమర్శించారు. ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ సరైన సమాధానాలు చెప్పాల్సింది పోయి.. ఎదురుదాడికి దిగారని గొగొయ్ ఆరోపించారు. ఎన్నికల సంఘం పక్షపాత అధికారుల చేతుల్లో ఉందని, ప్రతిపక్షాలు చేసిన ఏ ఆరోపణలనూ దర్యాప్తు చేయడం లేదన్నారు. సీఈసీపై అభిశంసన వ్యవహారంలో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. 2022లో ఉత్తర్‌ప్రదేశ్‌లో 18 వేల ఓట్ల తొలగింపుపై మా పార్టీ నేతలు ఈసీకి అఫిడవిట్ సమర్పించినప్పటికీ.. ఎటు వంటి చర్యలు తీసుకోలేదు. వాస్తవాలు లేకుండానే ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని, ఎటు–వంటి అఫిడవిట్లు– ఇవ్వలేదంటూ ఈసీ చేసిన వాదనలు తప్పని రామ్‌గోపాల్ యాదవ్ (సమాజ్‌వాదీ పార్టీ) అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నకిలీ ఓటరు కార్డుల సమస్యను లేవనెత్తారు. కానీ.. దీన్ని ఈసీ ఇంతవరకూ పరిష్కరించలేదు. మోసపూరిత ఓటర్ల జాబితాల విషయంలో గత ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోవాలని మహువా మొయిత్రా (తృణమూల్ కాంగ్రెస్) తెలిపారు. రాజ్యాంగమనేదీ హక్కుల రక్షణ కోసం. రాజ్యాంగ నైతికత ధిక్కరణకు కవచంగా దీన్ని వాడుకోకూడదని మనోజ్ ఝూ (ఆర్జేడీ) అన్నారు. బిహార్‌లో హడావుడిగా ఓటర్ల జాబితా సవరణపై పార్లమెంటులో చర్చకు అధికార పార్టీ ఎందుకు అనుమతించడం లేదని, ఈ సమస్యల పరిష్కారానికి అన్ని చట్టపరమైన మార్గాలను ఆశ్రయిస్తామని తిరుచ్చి శివ (డీఎంకే) అన్నారు. సీఈసీ ప్రవర్తన విచిత్రంగా ఉంది. భాజపా ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లు– అనిపించిందని అరవింద్ సావంత్ (శివసేన యూబీటీ–) అన్నారు. ప్రతిపక్ష పార్టీలపై సీఈసీ యుద్ధం ప్రకటించినట్లు– కనిపిస్తోంది. ఎన్నికల సంఘం ప్రభుత్వానికి బీ–టీమ్‌గా మారింది. పక్షపాత ధోరణితో, అన్యాయంగా వ్యవహరిస్తోంది. జాన్ బ్రిటాస్ (సీపీఎం) అన్నారు. ఓట్ల చోరీ ఆరోపణలపై ఆధారాలుంటే.. వారం రోజుల్లో అఫిడవిట్ సమర్పించాలని, లేని పక్షంలో వాటిని నిరాధారంగా పరిగణిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సీఈసీ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీన్ని హస్తం పార్టీ ఖండించింది. తొలుత ఎన్నికల సంఘం తన ఓటర్ల జాబితా సరిగ్గా ఉందని సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని డిమాండ్ చేసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ భాజపా ప్రతినిధిలా మాట్లాడారని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా విమర్శించారు..

# మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

## ట్రంప్‌తో చర్చల వివరాలు పంచుకున్న అధ్యక్షుడు

**న్యూఢిల్లీ,ఆగస్ట్18(సమయజ్యోతి):**

అనూహ్యంగా మరోమారు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడారు. ట్రంప్‌తో చర్చల వివరాలను చర్చించారు. సోమవారం పుతిన్ మోడీకి ఫోన్ చేసి మాట్లాడడం విశేషం. రష్యా అధ్యక్షుడు పుతిన్డు ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కా వేదికగా జరిగిన సమావేశానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ప్రధాని మోదీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.డొనాల్డ్ ట్రంప్ తో అలాస్కా భేటీ–కి సంబంధించిన వివరాలను పంచుకున్నందుకు పుతిన్‌కు ధన్యవాదాలు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని భారత్ మొదటినుంచి పిలుపునిస్తోంది. ఈ విషయంలో అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తాం అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ, పుతిన్‌లు మాట్లాడుకోవడం పది రోజుల్లో ఇది రెండోసారి. ఈ నెల 8న కూడా ఇరునేతలు ఫోన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను మోదీకి పుతిన్ వివరించినట్లు– తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు పీఎంవో వెల్లడించింది.

# కోల్‌కతా నోఆపారా-జైహింద్ ఎయిర్‌పోర్ట్ యెల్లో లైన్ కారిడార్ పై మెట్రో సేవలు త్వరలో ప్రారంభం

**సమయజ్యోతి, కోల్‌కతా, ఆగస్టు 18:**

కోల్‌కతా విమానాశ్రయానికి మెట్రో కనెక్టివిటీని బలోపేతం చేసేందుకు నోఆపారా-జైహింద్ ఎయిర్‌పోర్ట్ యెల్లో లైన్ కారిడార్ (6.77 కిమీ) పై మెట్రో సేవలు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ కొత్త మెట్రో విభాగంలో రెండు కొత్తగా నిర్మించిన స్టేషన్లు ఉన్నాయి ు దమ్‌దమ్ కాంటోన్మెంట్ మరియు జెస్సోర్ రోడ్. ఈ స్టేషన్లు ప్రారంభమైన వెంటనే స్థానిక ప్రజలకు విమానాశ్రయానికి త్వరగా మరియు సులభంగా వెళ్లడానికి వీలు కల్పిస్తాయి. 1,866 కోట్లు వ్యయంతో ఈ ప్రాజెక్టులో దమ్‌దమ్ కాంటోన్మెంట్, జెస్సోర్ రోడ్, జైహింద్ ఎయిర్‌పోర్ట్ అనే మూడు ఆధునిక స్టేషన్లు ఉన్నాయి. 6.77 కిమీ పొడవైన మొదటి దశలో మొత్తం నాలుగు స్టేషన్లు ఉంటాయి. జెస్సోర్ రోడ్ స్టేషన్ నేలపై నిర్మించబడింది, నోఆపారా మరియు దమ్‌దమ్ కాంటోన్మెంట్ స్టేషన్లు వైయాడక్ట్ పై ఉంటాయి, జైహింద్ ఎయిర్‌పోర్ట్ స్టేషన్ భూగర్భంలో ఉంది. బరానగర్, టోబిన్ రోడ్, సింథీ, దమ్‌దమ్, నగర్ బజార్, కైఖాలి మోర్ ప్రాంతాల ప్రజలకు ఈ కొత్త మార్గం ఎంతో ప్రయోజనకరం. అదనంగా, నోఆపారా స్టేషన్ బ్లూ లైన్ (నోఆపారా-కవి సుభాష్) కు అనుసంధానం కలిగి ఉండడం వల్ల కోల్‌కతా నగర దక్షిణ భాగాలకు ప్రయాణం సులభమవుతుంది. దమ్‌దమ్ కాంటోన్మెంట్ స్టేషన్ సీల్దా%-%బంగావ్ రైలు మార్గానికి సమీపంలో ఉండడం మరొక ప్రత్యేకత. కొత్తగా నిర్మించిన స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యార్థం టికెట్ కౌంటర్లు, కూర్చునే బెంచీలు, ఎలివేటర్లు,




పురుషులు, మహిళలు, దివ్యాంగుల కోసం వేర్వేరు మరుగుదొడ్లు, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ వంటి అన్ని సదుపాయాలు ఉన్నాయిఈ అభివృద్ధి కోల్‌కతా నివాసులకు నగర రవాణా మరియు విమానాశ్రయ సౌల భ్యాలను మెరుగు పర్చడానికి ముఖ్యమైన ముందడుగు అని చెప్పవచ్చు.











## ఆదిలాబాద్ RIMS హాస్పిటల్‌లో సేవా కార్యక్రమంతో పుట్టినరోజు జరుపుకున్న కే. అభిమాన్

**సమయజ్యోతి, ఆదిలాబాద్, ఆగస్టు 18, 2025:**

సహానుభూతి మరియు సామాజిక బాధ్యతకు ప్రతీకగా, కే అభిమాన్, ప్రభుత్వ %ూనూ% తోషం పాఠశాల ప్రధానోపాధ్యాయులు (గుడిహత్నూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా), తన పుట్టినరోజును ఎంతో అర్థవంతంగా జరుపుకున్నారు. ఆదిలాబాద్‌లోని %=×మీ% హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నపిల్లలకు ఫలాలు పంచుతూ తన జన్మదినాన్ని ప్రత్యేకంగా మార్చారు. వైభవంగా జరుపుకునే ఉత్సవాలను పక్కనబెట్టి, ఆ రోజు చిరునవ్వులు చిలికించేందుకు చిన్నారుల మధ్య గడిపారు. అభిమాన్ చేసిన ఈ కరుణామయ చర్య పిల్లలతో పాటు ఆసుపత్రి సిబ్బంది మరియు సందర్శకుల హృదయాలను కూడా హత్తుకుంది. ఇది హృదయంతో చేసిన మంచి పనులు ఎంత ప్రభావవంతమవుతాయో మరోసారి నిరూపించింది.



## పునరావాస కాలనీలో సమస్యల తిష్ట

### పట్టింపు లేని కూటమి ప్రభుత్వం

### సమస్యల పరిష్కారం పట్టని నేతలు

**ఏలూరు,ఆగస్ట్18(సమయజ్యోతి):**

పోలవరం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన గిరిజనలు రోడ్డున పడ్డారు. గొప్పలు చెప్పుకుంటున్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు, గత సిఎం జగన్‌లు వారిని కనీసం పట్టించు కోలేదు. పునరావస సమస్యలు పరిష్కరించలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం కూడా వారిగురించి ఆలోచించడం లేదు. దీంతో వారు నానాయాతన పడుతున్నారు. ఇప్పటికీ పునరావాస కాలనీలో కనీస సదుపాయాలు లేవు. తాగునీటి ట్యాంక్ నిర్మించినా కనెక్షన్ ఇవ్వకపోవడంతో కిలోమీటరు దూరం నుంచి తాగునీరు తెచ్చు కోవాల్సి వస్తోంది. డ్రెయిన్ల నిర్మాణం మధ్యలోనే వదిలేయడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. ఇల్లు నిర్మించి మూడేళ్లు కాకముందే స్లాబుల నుంచి వర్షపు నీరు లీకవుతోంది. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఇటీవల ఓ యువకుడు జ్వరంతో చనిపోయాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు.రేషన్ కార్డు పాత గ్రామంలోనే ఉంది. 90 కిలోమీటర్లు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోంది. ఆటో ఖర్చులు మనిషికి రూ.300 అవుతున్నాయి. ఆధార్, ఓటర్ కార్డులు మా పాత గ్రామంలోనే ఉన్నాయి. శ్రీరామగిరి నుంచి ఇక్కడికి అర్ధాంతరంగా తరలించారు రోడ్లు లేవు. వీధిలైట్లు- వెలగడం లేదు. గర్భిణిని ఆటోలో ఆస్పత్రికి తీసుకువెళ్లాలన్నా అవస్థలు తప్పడం లేదు. మరుగుదొడ్లు తక్కువ ఎత్తులో నిర్మించారు. డోర్లు సొంత ఖర్చులతో ఏర్పాటు-చేసుకున్నాం. దొంగలభయం అధికంగా ఉంది. పునరావాస కాలనీకి ఆవాసం వచ్చినప్పటి నుంచి ఉపాధి లేదు. గతంలో సొంత గ్రామంలో కూలి పనికి వెళ్లే వాడిని. ఇప్పుడు ఈ గ్రామంలో ఆ అవకాశం లేక ఉపాధి కోసం భద్రాచలం వెళ్లాల్సి వస్తోంది. అంగన్‌వాడీ కేంద్రం, ప్రైమరీ స్కూలు లేవు. పిహెచ్‌సి లేదు.

## జనరిక్ మందులు వ్రాయకుండా ఉండే వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హనుమకొండ, ఆగస్టు 18, 2025:సమయజ్యోతి**

జనరిక్ మందుల వాడకాన్ని ప్రోత్సహించకుండా, బ్రాండెడ్ మందులు మాత్రమే వ్రాయడాన్ని కొనసాగిస్తున్న కొంతమంది వైద్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ హాస్పిటల్స్ - పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటీ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌కు ఫిర్యాదు చేసింది.కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బీ. సతీష్, ఆల్ ఇండియా ఒబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ కలిసి సోమవారం రోజున కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయడంలో నిర్లక్ష్యం తలెత్తుతున్నదని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు వేలు పదకొండు సంవత్సరంలో జారీ చేసిన జివిఓ నంబర్ యాభై నాలుగు ప్రకారం, అలాగే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రెండు వేలు పదహారు సంవత్సరంలో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ప్రతి డాక్టర్ వారు రాయే మందులు జనరిక్ పేర్లతోనే వ్రాయాల్సిన నిబంధన ఉందని, కానీ చాలా మంది వైద్యులు ఈ నిబంధనను పాటించడం లేదని వారు పేర్కొన్నారు.ఇలాంటి వైద్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, నిబంధనల ప్రకారం అపరాధ రుసుములు విధించే అధికారాలు ఉన్నాయని కానీ ఇప్పటివరకు అలాంటి చర్యలు తీసుకున్న రికార్డులు లేవని అన్నారు.ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి మేలైన పాలన అందించాలంటే, మందుల సరఫరా మరియు వాటి వాడకంపై సరైన నియంత్రణ ఉండాలి. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే జిల్లా స్థాయి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఫార్మసీ కంపెనీలతో కుమ్మక్కై ప్రజలపై ఆర్థిక భారం మోపే వైద్యుల దోపిడీని అరికట్టాలనీ, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యసేవలందించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఎఫ్ నాయకుడు ఐతం నగేష్, న్యాయవాదులు మొగిలయ్య, ఎగ్గడి సుందర్ రామ్ పాల్గొన్నారు.



# నీలాకాశం వైపు కలలు

## మనిషి యాత్రల అంతులేని వెలుగు

భూమి మీద తన పాదాలు ఉంచినా, మనిషి చూపు ఎప్పుడూ ఆకాశాన్నే వెతికింది, నక్షత్రాల కాంతిని తాకాలని కలలు కనింది, చంద్రుని చల్లని వెలుగులో తనను తాను మరిచిపోయింది, విశ్వం విస్తారాన్ని చూసి తన పరిమితిని అర్థం చేసుకుంది, ఆ పరిమితిని దాటాలని తపనపడింది. ఈ తపనలోంచే అంతరిక్ష పరిశోధనల పునాది పడ్డది, యంత్రాల శబ్దం వెనుక మానవ హృదయం కొట్టుకున్న ఆశ వుంది, ప్రతి రాకెట్ గర్జనలో మానవ ఆత్మవిశ్వాసం ప్రతిధ్వనిస్తోంది.

ప్రతి సంవత్సరం జరిగే అంతరిక్ష వారోత్సవాలు ఈ కలల యాత్రను స్మరింపజేస్తాయి, అవి కేవలం శాస్త్రీయ ప్రదర్శనలు కాదు, అవి మానవ కల్పనకు ఆహ్వాన పత్రాలు, విద్యార్థుల కళ్లలో మెరుపులు నింపే దారులు, శాస్త్రజ్ఞుల మనసుల్లో కొత్త ప్రశ్నలు రేపే సందర్భాలు, సాధారణ మనిషికి అంతరిక్షం దూరమైనది కాదని చెప్పే వేదికలు, మానవ చరిత్రను ఒకే తంతిలో కట్టి విశ్వాన్నీ కలిపే క్షణాలు. భారత అంతరిక్ష యాత్రలు ఈ విశ్వగాథలో ప్రత్యేక పుటలు రాశాయి, ఒకప్పుడు చేతి వనరులతో ప్రయోగాలు చేసిన దేశం నేడు ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తోంది, చంద్రయాన్ భూమి కలలను చంద్రునిపై ముద్రిస్తే, మంగళయాన్ మానవ కల్పనను ఎర్రగ్రహానికి చేర్చింది, ఇవి కేవలం జెండా ఎగరడం కాదు, భూమి జీవనానికి ఉపకరించే మార్గాలు, వ్యవసాయానికి సహాయం చేసే ఉపగ్రహాలు, వాతావరణాన్ని ముందుగానే చెప్పే దిశానిర్దేశాలు, సమాజానికి భద్రత కలిగించే రక్షణ కవచాలు, ఇవే భారత అంతరిక్ష ప్రయోగాల గుండె చప్పుడు.

భవిష్యత్తు వైపు చూపు తిప్పినప్పుడు మరింత విశాలమైన దారులు కనిపిస్తాయి, చంద్రునిపై ఇళ్లు కట్టుకోవడం, మంగళగ్రహంలో పంటలు పండించడం, విశ్వంలోని సౌరశక్తిని నేరుగా భూమికి తెచ్చుకోవడం %-% ఇవన్నీ నేడు ఊహలే అయినా రేపు వాస్తవాలవుతాయి, విశ్వం మానవుడి రెండవ గృహంగా మారే అవకాశం ఉంది, ఈ ప్రయాణం కేవలం సాంకేతిక విప్లవం కాదు, ఇది మానవ చరిత్రలో కొత్త సంస్కృతికి ఆరంభం కావచ్చు, భూమి మాత్రమే కాదు, విశ్వమంతా మానవ కీర్తిని ప్రతిధ్వనించే వేదిక కావచ్చు.

అంతరిక్షం వైపు మనిషి అడుగులు కేవలం శాస్త్రం గూర్చిన శోధనలు కాదు, అవి మానవ మనసు లోతుల్లోనుంచి వచ్చే కలల ప్రతిబింబాలు, ఆ కలలే తరతరాలకి స్ఫూర్తి, ఆ ఆరాటమే మన భవిష్యత్తు, ఆకాశాన్ని తాకాలనే ఈ కాంక్ష ఎప్పటికీ ఆగదు, ఎందుకంటే విశ్వం ఎంత విస్తారమో అంతే విస్తారంగా మన ఆశలూ విస్తరించాయి, నక్షత్రాల మధ్య మనకో స్థానం కలుగుతుందని నమ్మకం మరింత బలపడింది, రేపటి మానవజాతికి దారిని చూపే కాంతి అంతరిక్షమే అని ఈ యాత్ర స్పష్టం చేస్తోంది.



డా. చిటికెన కిరణ్ కుమార్
ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు
సెల్: 9490841284



## తలనొప్పిగా మారిన భారత జట్టు ఎంపిక

### ఒక్కో ప్లేస్‌కు నలుగురు ఆటగాళ్లు పోటీ

ఆసియా కప్ 2025 నేపథ్యంలో భారత జట్టు ఎంపిక పెద్ద తలనొప్పిగా మారింది. సీనియర్ ఆటగాళ్లు, ఐపీఎల్ స్టార్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఎవర్ని ఎంపిక చేయాలి? మరెవర్ని పక్కనపెట్టాలనే విషయాన్ని అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ తేల్చుకోలేకపోతుంది. ఒక్కో ప్లేస్‌కు ముగ్గురు నుంచి నలుగురు ఆటగాళ్లు పోటీ పడుతున్నారు.ఇంగ్లండ్ పర్యటనలో కెప్టెన్‌గా బ్యాటర్‌గా దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్.. గతేడాదిగా టీమిండియా టీ20 జట్టులో లేడు. ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు ఇంగ్లండ్ గడ్డపై మెరుగైన ప్రదర్శనతో శుభ్‌మన్ గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. అతన్ని తీసుకోవాలా? లేదా? అనే విషయంపై అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ మల్లగుల్లాలు పడుతోంది. అతనితో పాటు యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్‌ల విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.మంగళవారం ముంబై వేదికగా ఆసియా కప్ బరిలోకి దిగే భారత జట్టును సెలెక్షన్ కమిటీ ప్రకటించే అవకాశం ఉంది. 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయాల్సి ఉంది. అయితే తాజా సమాచారం ప్రకారం 15వ ఆటగాడి ప్లేస్ కోసం శ్రేయస్ అయ్యర్, రింకూ సింగ్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్ మధ్య తీవ్ర పోటీ ఉన్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కెప్టెన్‌గా బ్యాటర్‌గా సత్తా చాటి 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. దాంతో అయ్యర్‌ను తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. అంతేకాకుండా పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో ఒత్తిడిని తట్టుకోవాలంటే అనుభవం కలిగిన ఆటగాళ్లు జట్టులో ఉండాలనే వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు రింకూ సింగ్ ఫినిషర్‌గా జట్టులో కొనసాగుతున్నాడు.చివర్లో తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేయడం అతని స్పెషాలిటీ. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు అతను ఆడిన చివరి అంతర్జాతీయ టీ20ల్లో తీవ్రంగా నిరాశపర్చాడు. రియాన్ పరాగ్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌గా జట్టుకు అడ్వాంటేజ్‌గా మారనున్నాడు. ఇప్పటికే భారత్ తరఫున అతను సత్తా చాటాడు. వాషింగ్టన్ సుందర్ గురించి కూడా ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో అతను అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. మరీ సెలెక్టర్లు ఎవర్ని ఎంపిక చేస్తారో చూడాలి.

# మా నాన్నకి క్రికెట్ అంటే అపారమైన ఇష్టం

## శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు



అన్ని ఫార్మాట్లకూ సరిపోయే ఆటతీరుతో, సవాళ్లను దాటే ధైర్యంతో, అలరించే షాట్లతో 'విరాట్ తర్వాత ఎవరు?' అనే ప్రశ్నకు తానే సమాధానం చెబుతున్నాడు ఈ పంజాబీ యువ సంచలనం శుభ్?మన్ గిల్. తాజాగా ఇంగ్లాండ్‌పై జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా కూడా అదరగొట్టాడు. తన ప్రయాణం, తన కలల గురించి చెప్పుకున్న ముచ్చట్లు ఇవే.'మా నాన్నకి క్రికెట్ అంటే అపారమైన ఇష్టం. నిజానికి ఆయనకే క్రికెటర్ కావాలనేది కల. కానీ కుటుంబ పరిస్థితుల కారణంగా సాధ్యం కాలేదు. ఆ కలను నా ద్వారా నెరవేర్చుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఒకసారి మ్యాచ్ చూసేందుకు నేను నాన్నతో కలిసి మొహాలీ వెళ్లాను. అక్కడి స్టేడియం వాతావరణం చూసిన తర్వాత, 'నా బిడ్డ ఇక్కడే క్రికెట్ నేర్చుకోవాలి' అని అనుకున్నారు నాన్న. ఆ తర్వాత మేమంతా మొహాలీకి మారిపోయాం 'చదువుకుంటూనే మొహాలీ క్రికెట్ అసోసియేషన్ అకాడమీలో చేరాను. ప్రతి రోజు ఉదయం నాలుగు గంటలకు లేచి అకాడమీకి వెళ్లేవాడిని. రెండు గంటల ప్రాక్టీస్ చేసి స్కూల్‌కి వెళ్ళేవాడిని. స్కూల్ నుంచి వచ్చాక మధ్యాహ్నం నాన్న పర్యవేక్షణలో ఒక గంట సాయంత్రం మళ్లీ మూడు గంటలు అకాడమీలో కఠినమైన ప్రాక్టీస్ చేసేవాడిని. అదే నా ఆటతీరుకు పునాది"నా ఆట ఎప్పుడూ నాకంటే పెద్దవాళ్లతోనే ప్రారంభమైంది. పదకొండేళ్లకే అండర్%-%16 జట్టులోకి పదహారేళ్లకే అండర్%-%19 జట్టులోకి ఎంపికయ్యా. ఈ ప్రయాణం నాకు కొత్త సవాళ్లు విసిరింది అదే నన్ను మెంటల్‌గా, టెక్నికల్‌గా తీర్చిదిద్దింది''2018లో జరిగిన అండర్%-%19 ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాను. అదే నా కెరీర్‌కి టర్నింగ్ పాయింట్. అప్పుడే ఐపీఎల్ వేలం జరగ్గా కోల్‌కతా జట్టు నన్ను రూ.1.8 కోట్లకు కొనుగోలు చేసింది' 'ఆ తర్వాత 2019లో భారత్ వన్డే జట్టులోకి ఎంపికయ్యా. 2020 చివర్లో టెస్టుల్లో కూడా నా డెబ్యూ జరిగింది. అలా ఒక్కో మెట్టుగా నా క్రికెట్ ప్రయాణం ముందుకు సాగింది' 'గెలుపులో మాకంటే ఎక్కువ సంతోషపడేది. ఓటమిలో మాకంటే ఎక్కువ బాధపడేది మా అమ్మే. ఆమె రియాక్షన్ చూసి నాకు ఆటలో మోటివేషన్ రెట్టింపవుతుంది. ఇక మా అక్క సంగతి వేరే. ఆమె నా బెస్ట్ ఫ్రెండ్. నా సీక్రెట్స్ అన్నీ ఆమెకే తెలుసు. 'సాధారణంగా ఆటగాళ్లంతా సింగిల్ డిజిట్ జెర్సీ నంబర్స్ కోరుకుంటారు. కానీ నాకు మాత్రం డబుల్ డిజిట్ 77 వచ్చింది. అండర్%-%19 వరల్డ్‌కప్‌లో నేను నంబర్ 7 జెర్సీ కావాలని అడిగాను. అప్పటికే ఆ నంబర్ వేరొకరికి ఇచ్చేశారు. అప్పుడు నేను 77 ఎంచుకున్నాను. రెండు సెవెన్స్ (77) అది కూడా నా లక్కీ నెంబర్ అయిపోయింది' 'ఇంట్లో వాళ్లు నన్ను 'కాకా' అని పిలుస్తారు. (పంజాబీలో దానికి 'బేబీ' అని అర్థం. మన తెలుగులో బుజ్జీ, చిన్నీ అన్నట్టే). అభిమానులకైతే నేను 'ప్రిన్స్'. 'నా బెస్ట్ ఫ్రెండ్ ఇషాన్ కిషన్. ఫుడ్‌లో నాకు సుషీ, ఆలూ పరాఠా చాలా ఇష్టం"చిన్నప్పుడు నాకు బ్యాట్, బాల్ తప్ప వేరే బొమ్మలు కావలసిన అవసరమే ఉండేది కాదు. అవే నా తోడు. నిద్రపోయేటప్పుడుకూడా వాటిని నా పక్కన పెట్టుకునేవాడిని. నా ఆ క్రేజ్ చూసిన నాన్న మా పొలంలోనే ఒక చిన్న గ్రౌండ్ సిద్ధం చేశారు. ఊరిలోని పిల్లల్ని పిలిచి, నన్ను ఔట్ చేస్తే రూ.100 ఇస్తానని చెప్పేవారు. అప్పట్లో డబ్బులు పోకూడదనే ఉత్సాహంతో వికెట్ కాపాడుకునే నైపుణ్యం నేర్చుకున్నాను. అదే నన్ను ఇక్కడిదాకా తీసుకొచ్చింది. అందుకే నాన్నే నా తొలి గురువు అని ఎప్పుడూ చెప్పుకుంటుంటా. ఇప్పటికీ మ్యాచ్ అయిపోయాక ముందుగా ఫోన్ చేసే వ్యక్తి మా నాన్నే'నాకు మొదటి నుంచీ అందరినీ కలుపుకొని పోయే స్వభావం ఉంది. అదే నాకు టీమ్‌లో ఒక బలం. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు రెండు సీజన్ల పాటు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం ఇప్పుడు నాకు చాలా ఉపయోగపడుతోంది. కానీ, బీసీసీఐ నా పేరును టెస్టు కెప్టెన్‌గా ప్రకటించగానే 'విదేశాల్లో ఏ రికార్డు లేకుండా ఎలా ఎంపిక చేశారు?' అంటూ చాలా విమర్శలు వచ్చాయి. అయితే సారథిగా నా తొలి టెస్టులోనే మెరుగైన ప్రదర్శన ఇవ్వగానే అందరికీ నా సామర్థ్యంపై నమ్మకం పెరిగింది. ఇక దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ %-% వాళ్లిద్దరి నైపుణ్యాలు నాలో ఉన్నాయని చెబుతుండటం నాకు మరింత బలాన్నిచ్చింది. అది నాకు మోటివేషన్ కూడా అయిందని అన్నారు.



# టీంకు కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడు

### ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ వెల్లడి

గత సంవత్సరం జులైలో టీమ్ ఇండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ సెలక్ట్ అయ్యాడు. అప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో భారత్ పెద్దగా విజయాలు సాధించలేదు. టీమ్ సెలక్షన్, స్ట్రాటజీల విషయంలో గంభీర్ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. నాలుగు టెస్ట్ సిరీస్‌లలో ఒకే ఒక్క గెలుపు దక్కింది. స్పెషలిస్ట్ ప్లేయర్స్ కంటే ఆల్ రౌండర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం, కీలక బౌలర్లపైనే అతిగా ఆధారపడటం వంటి నిర్ణయాలతో విమర్శలు ఎదుర్కొన్నాడు.ఈ ఛాలెంజెస్ ఉన్నప్పటికీ గంభీర్ మ్యాన్ మేనేజ్‌మెంట్‌లో మాత్రం హైలెట్ అయ్యాడు. యంగ్ ప్లేయర్లను ఇన్‌స్పైర్ చెయ్యడంలో, వారిలోని బెస్ట్‌ని బయటకు తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడు. టాప్, సీనియర్ ప్లేయర్లు రోహిత్, కోహ్లీ రిటైర్ అయ్యాక యంగ్ టీమ్ ఇండియాకి కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌లేటెస్ట్ ఇంటర్వ్యూలో చెప్పాడు.ప్రస్తుతం ఇండియా టీమ్ ట్రాన్సిషన్ ఫేజ్‌లో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ప్లేయర్లు రిటైర్మెంట్ ఇచ్చేశారు. మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా వంటి కీలక బౌలర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం లేదు. ఇప్పుడున్న టీమ్‌కి మరీ ఎక్కువ ఎక్స్‌పీరియన్స్ లేదు. కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ మాత్రమే ఎక్స్‌పీరియన్స్‌డ్ బ్యాట్స్‌మెన్‌గా ఉన్నారు. బుమ్రా, సిరాజ్ బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌ను లీడ్ చేస్తున్నారు. చాలామంది ప్లేయర్లు అరంగేట్రం లేదా లాంగ్ గ్యాప్ తర్వాత తిరిగి వచ్చినవారే. టీమ్ టఫ్ స్పాట్‌లో ఉంది. ఇలాంటి టైమ్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ యంగ్ టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తున్నాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ 'రెవ్‌స్పోర్ట్జ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు. గంభీర్ స్ట్రెంత్ ప్లేయర్స్‌ని మోటివేట్ చేయడంలో ఉందని, అతడు టీమ్ ఇండియాకి ప్రాతినిధ్యం వహించడం గౌరవమని శార్ధూల్ చెప్పాడు. యంగ్‌స్టర్స్ టాలెంట్‌పై నమ్మకం ఉంచాడని, టీమ్ మీటింగ్స్‌లో గంభీర్ చెప్పిన మాటలను శార్దూల్ గుర్తుచేసుకున్నాడు. 'దేశానికి ఆడటం మీ అదృష్టం. మీకు నమ్మకం ఉంటే, మీరు ఓడించలేని ప్రత్యర్థి లేదు. ఇది మీ రోజు అయితే, మీరు ఎంతగా కోరుకుంటే, అంతగా విజయం సాధిస్తారు.' అని గంభీర్ చెప్పాడని వివరించాడు.హెడ్ కోచ్ మోటివేషన్‌తో, ఈ మైండ్‌సెట్ ప్లేయర్స్‌లో కనిపించింది. వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి యంగ్ ప్లేయర్స్ గంభీర్ గైడెన్స్‌లో డెవలప్ అయ్యారు. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇబ్బంది పడిన శార్దూల్ కూడా గంభీర్ తన కాన్ఫిడెన్స్‌ని బూస్ట్ చేశాడని చెప్పాడు. యంగ్ ప్లేయర్స్‌లోని ఎనర్జీని యూజ్ చేసుకోవడం గంభీర్ విధానం. మోడర్న్ క్రికెట్‌లో, కోచ్ పాత్ర టెక్నికల్ ఛేంజెస్ కంటే, నమ్మకాన్ని పెంపొందించడంలోనే ఎక్కువగా ఉంటుందని గంభీర్ అర్థం చేసుకున్నాడు. తమను తాము నిరూపించుకోవడానికి ఆసక్తిగా ఉన్న యంగ్ ప్లేయర్స్‌కి గైడెన్స్ ఇచ్చాడు. 'యంగ్ ప్లేయర్స్ జట్టులో ఉన్నప్పుడు, వారు ప్రపంచం ముందు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఏదైనా చేస్తారు. అదే టీమ్ ధైర్యాన్ని పెంచింది. మా జట్టును ముందుకు నడిపించింది' అని శార్దూల్ వివరించాడు.

### పేలవ ఫామ్ కారణంగానే బాబర్ ఆజామ్‌ను

# తప్పించాం

**ఆసియా కప్ 2025 కోసం ఎంపిక చేసిన పాకిస్థాన్ జట్టులో సీనియర్ ఆటగాళ్లు అయిన బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్‌లకు చోటు దక్కలేదు. 17 మంది సభ్యులతో కూడిన పాకిస్థాన్ జట్టును ఆదేశ సెలెక్టర్లు ఆదివారం ప్రకటించారు. బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్‌లతో పాటు నసీమ్ షాకు కూడా చోటు దక్కలేదు. ఆల్‌రౌండర్ సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పాకిస్థాన్ ఆసియా కప్ 2025 బరిలోకి దిగుతోంది. సెప్టెంబర్ 9 నుంచి యూఈఏ వేదికగా టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్ 2025 ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థులైన భారత్, పాకిస్థాన్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్‌పై వేటు వేయడం ఆ దేశ అభిమానులతో పాటు యావత్ క్రికెట్ ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసింది. బాబర్ ఆజామ్ గతేడాదిగా ఒక్క టీ20 మ్యాచ్ ఆడలేదు. బాబర్ ఆజామ్‌ను తప్పించడానికి గల కారణాన్ని ఆ జట్టు వైట్ బాల్ ఫార్మాట్ హెడ్ కోచ్ మైక్ హెస్సెన్ తెలిపాడు. జిడ్డు బ్యాటింగ్‌తో పాటు పేలవ ఫామ్ కారణంగానే బాబర్ ఆజామ్‌ను తప్పించినట్లు పేర్కొన్నాడు. బాబర్ ఆజామ్ అద్భుతమైన ఆటగాడు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ తన బ్యాటింగ్‌లో చాలా లోపాలు ఉన్నాయి. వాటిని సరిచేసుకోవాల్సిన అవసరం బాబర్ ఆజామ్‌కు ఉంది. ముఖ్యంగా స్పిన్ బౌలర్లను ఎదుర్కోవడంలో బాబర్ ఆజామ్ తడబడుతున్నాడు. అంతేకాకుండా అతని స్ట్రైక్‌రేట్ కూడా చాలా తక్కువగా ఉంది. టీ20ల్లో స్ట్రైక్ రేట్ చాలా కీలకం. అతను చాలా మెరుగ్వాలి. కఠినంగా ట్రైన్ అవ్వాలి. అతను కూడా బ్యాటింగ్‌ను మెరుగుపర్చుకోవడంపై ఫోకస్ పెట్టాడు.ఆస్ట్రేలియా వేదికగా జరిగే బిగ్ బాష్ లీగ్‌లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాడు. ఆ టోర్నీ అతని ఆట మెరుగుపడేందుకు సహాయపడుతుంది. ఆసియా కప్‌కు ఎంపికైన పాకిస్థాన్ జట్టులో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఉన్నారు. ముఖ్యంగా ఫర్హాన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. గత మూడు మ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. టీ20ల్లో విజయం సాధించాలంటే రన్ రేట్ కీలకం. భారీ లక్ష్యాన్ని నమోదు చేస్తేనే మ్యాచ్ గెలవగలం'అని మైక్ హెస్సేన్ చెప్పుకొచ్చారు**

# ఆసియా కప్‌లో భారత్‌ను ఓడిస్తాం

### పీసీబీ చీఫ్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్



పాకిస్తాన్ క్రికెట్ బోర్డు 2025 ఆసియా కప్ కోసం 17 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఈ సందర్భంగా కొన్ని గట్టి నిర్ణయాలు తీసుకుంది. జట్టు ఎంపికలో ఆశ్చర్యకరంగా బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్, నసీమ్ షా వంటి ప్రముఖ ఆటగాళ్లను సెలెక్టర్లు పక్కన పెట్టారు. పీసీబీ చీఫ్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్ ఈ జట్టు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టును ఓడించే సామర్థ్యం కలిగి ఉందని ధీమాగా ఉన్నారు. ఇటీవలి పేలవమైన ప్రదర్శనలు ఉన్నప్పటికీ, ఈ జట్టు ఆసియా కప్‌లో భారత్‌ను ఓడించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "భారత్‌తో మ్యాచ్‌లు ఎప్పుడూ ఉత్కంఠభరితంగా ఉంటాయి. ఈ 17 మంది సభ్యుల జట్టు ఏ జట్టునైనా ఓడించే సత్తా కలిగి ఉంది. మనం వారిపై ఒత్తిడి చేయకూడదు, కానీ నాకు ఈ జట్టు మీద పూర్తి నమ్మకం ఉంది," అని జావేద్ అన్నారు. యువ ఆటగాళ్లపై నమ్మకం ఉంచి, బాబర్ ఆజం వంటి సీనియర్ ఆటగాళ్లను తప్పించింది. పాకిస్తాన్ సూపర్ లీగ్ ఆటగాళ్ల ఎంపికలో కీలక పాత్ర పోషించిందని జావేద్ తెలిపారు. "మేము సీనియర్ ఆటగాళ్లను పూర్తిగా విస్మరించడం లేదు. ప్రస్తుత ఎంపిక ఆటగాళ్ల అభివృద్ధిని బట్టి జరిగింది. సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, మరియు ఫఖర్ జమాన్‌లను ఉదాహరణలుగా చెప్పవచ్చు. సాహిబ్‌జాదా తిరిగి రాగలిగాడు, సైమ్ కూడా ప్రారంభంలో ఇబ్బంది పడినా తర్వాత రాణించాడు," అని జావేద్ వివరించారు. ఆయన మరింత మాట్లాడుతూ, "ఆటగాడి కెరీర్‌ను ఒక్కసారిగా ముగించలేం. అవకాశాలు ఎల్లప్పుడూ ఉంటాయి. ప్రస్తుతం కొందరు ఆటగాళ్లు , బిగ్ బాష్ లీగ్ వంటి టోర్నమెంట్లలో అనుభవం సంపాదిస్తున్నారు. ఎవరు మెరుగైన ప్రదర్శన చేస్తారో, వారే జట్టులో చోటు దక్కించుకుంటారు," అని జావేద్ స్పష్టం చేశారు. బాబర్ ఆజం జట్టులో చేరని విషయంపై మాట్లాడుతూ, జావేద్ ఇలా అన్నారు: "బాబర్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో మరియు స్ట్రైక్ రేట్‌లో కొన్ని అంశాల్లో మెరుగుపడాలని మేము సూచించాము. అతను దానిపై కఠినంగా పని చేస్తున్నాడు. బాబర్ వంటి ఆటగాడు బిగ్ బాష్ లీగ్‌లో ఆడి, టీ20 ఫార్మాట్‌లో మెరుగైన ప్రదర్శన చేయగలడని నమ్ముతున్నాము. అతను అద్భుతమైన ఆటగాడు, అతన్ని విస్మరించడం అసాధ్యం." అని జావేద్ పేర్కొన్నాడు.

# కొదమసింహలో ఆ ఏమోషన్ లేదు

ప్రస్తుతం రాజమౌళి మహేశ్‌బాబుతో మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవంబరులో ఇందుకు సంబంధించిన లుక్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. సన్నివేశాలను భావోద్వేగంగా మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో సిద్ధహస్తులు దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరించడమే కాదు, బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపిస్తాయి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగభరితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం'చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. అప్పట్లో థియేటర్‌లో 'కొదమసింహం' సినిమా చూస్తున్నా. అందులో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోతారు. అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. ఆ సీన్ చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యా. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదనిపించింది. సాయం చేసిన ఒక వ్యక్తికి థ్యాంక్స్ చెప్పకపోతే ఆ భావోద్వేగం ఎలా సంపూర్ణమవు తుందనిపించింది. అది నా మైండ్‌లో అలాగే ఉండిపోయింది. ఒక ప్రేక్షకుడిగా అప్పుడు నా ఎమోషన్ తృప్తి చెందలేదు. అందుకే 'మగధీర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయని రాజమౌళి చెప్పుకొచ్చారు.



# పరేడ్‌లో జంటగా కనిపించిన విజయ్ దేవరకొండ- రష్మిక..



అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన 43వ వార్షిక ఇండియా డే పరేడ్ గ్రాండ్‌గా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి సంవత్సరం ఈ పరేడ్‌ను నిర్వహిస్తూ వస్తుంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన “ఇండియా డే పరేడ్” అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు, విదేశీ స్నేహితులు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి 2025 సంవత్సరానికి గాను “గ్రాండ్ మార్షల్స్”గా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిద్దరూ భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతినిధిగా చాటి చెప్పారు.
వేదికపై కాంగ్రెస్ సభ్యుడు శ్రీ థానేదార్, న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్, పార్లమెంటు సభ్యుడు సత్నామ్ సింగ్ సంధు తదితర ప్రముఖులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయుల ఐక్యత, శ్రమ, సంస్కృతి విశిష్టతను వారు కొనియాడారు. “భారత్ వెలుపల అతిపెద్ద పరేడ్ వేడుకను న్యూయార్క్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం రూపంలో జరుపుకున్నాం. వేడుకల్లో పాల్గొన్న అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ పరేడ్‌ను ఇంత గొప్పగా నిర్వహించినందుకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ %చీ-చీజీ-చీజు%కి ప్రత్యేక ధన్యవాదాలు అని కాన్సులేట్ పేర్కొంది.దేశం దాటి ప్రపంచానికి భారత్ గొప్పతనాన్ని చాటి చెప్పే ఈ వేడుక, భారతీయులు గర్వపడేలా చేసింది. ఇక ఈసారి న్యూయార్క్ లో జరిగిన ఇండియన్ పరేడ్ లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గెస్టులుగా హాజరు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఇద్దరూ కలిసి పరేడ్ లో పాల్గొనడంతో వారి ఇద్దరి ఫోటోలు, వీడియోలు వైరల్ గా మారాయి. ఇక ఇప్పుడు సమ్మె కారణంగా షూటింగ్స్ ఆగడంతో పరేడ్ తర్వాత రష్మిక- విజయ్ వెకేషన్ వెళతారనే చర్చ నడుస్తుంది.




## విడుదలకు సిద్ధంగా అనుష్క ఘాటి

టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. దస్సోరా సాంగ్‌ను ఆగస్టు 20న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు- కొత్త లుక్ విడుదల చేశారు. విక్రమ్ ప్రభు, అనుష్క తమ భుజాలపై భారీ మూటలు మోస్తూ కొండలపై నుంచి వస్తున్న లుక్ పాటపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ పాటను నాగవెల్లి విద్యాసాగర్ కంపోజ్ చేశాడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోన్న నేపథ్యంలో నిరాశ చెందుతున్న అభిమానులు, ఫాలోవర్లు ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని అనుష్క టీంకు రిక్వెస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు- గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.


## రాజమౌళి చేతుల మీదుగా రావు బహద్దూర్ టీజర్




టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ ఎన్నో సినిమాలలో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించారు.. బ్లఫ్ మాస్టర్ సినిమా తర్వాత ఆయన నటనకు చాలామంది ఫిదా అయ్యారు. ఇటీవల జీబ్రా చిత్రంతో ఆకట్టుకున్న సత్యదేవ్ ఇప్పుడు రావు బహదూర్ అనే చిత్రంతో మరింత వినోదం పంచబోతున్నాడు. ఆయన నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తున్న వారికి ఈ మూవీ సమాధానం చెప్పేల కనిపిస్తుంది. ‘రావు బహదూర్‘ అనే -టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్ పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించాడు. ఇటీవల విడుదలైన పోస్టర్‌ని చూసి ఇది ఫాంటసీ డ్రామా కానుందా? అనే ఆసక్తి కలుగుతుంది. ఈ చిత్రాన్ని కేరాఫ్ కంచరపాలెం దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు.‘అనుమానం పెనుభూతం‘ అనే లైన్‌ను హైలైట్ చేస్తున్న నేపథ్యంలో ఇందులో ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయని అర్థమవుతుంది.తాజాగా మూవీ టీజర్ రాజమౌళి చేతుల మీదుగా విడుదల చేశారు. టీజర్.. నాకు అనుమానం అనే భూతం పట్టిందనే ఆసక్తికర డైలాగ్‌తో ప్రారంభమైంది. సన్నివేశాలు ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. సైకలాజికల్ డ్రామాగా దీనిని తీర్చి దిద్దినట్టు- టీ-జర్ చూస్తుంటే తెలుస్తుంది. వచ్చే సమ్మర్‌కి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం ద్వారా సత్యదేవ్ నుంచి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనం మళ్ళీ ఆయనలో చూడబోతున్నామని, మహేశ్వర ఉగ్రరూపస్య తరహా ఇంపాక్ట్‌ను వెంకటేష్ మహా మళ్ళీ అందించబోతున్నాడని అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీచక్ర ఎంటర్‌టైన్మెంట్స్, ఏ ప్లస్ ఎస్ సినిమాస్ నిర్మిస్తుండగా, సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ సమర్పిస్తున్నారు. 'రావు బహదూర్' అనేది ఓ రాజవంశం నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ డ్రామా. దీనికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహానే చేశారు. స్మరణ్ సాయి సంగీతం సమకూరుస్తుండగా.. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి దినేష్ యాదవ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## ఇంటివాడు కాబోతున్న గాయకుడు సిప్లిగంజ్

### ప్రేమికురాలు హరిణిరెడ్డితో నిశ్చితార్థం



బిగ్ బాస్ సీజన్ 3 విజేత, 'నాటు- నాటు-' పాటతో ఆస్కార్ వేదికపై తెలుగు పాటను నిలబెట్టిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రేమికురాలు హరిణి రెడ్డితో ఇటీవల నిశ్చితార్థం జరుపుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎప్పుడూ తన వ్యక్తిగత విషయాలను అభిమానులతో పంచుకుంటూ కనిపించే రాహుల్ ఈసారి మాత్రం తన నిశ్చితార్థ వేడుకను చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఎటువంటి అధికారిక ప్రకటన చేయకపోయిన, వారికి సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో ఇది వెలుగులోకి వచ్చింది.ఫొటోలో రాహుల్, హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. రాహుల్ పాస్టెల్ లావెండర్ షేర్వానీలో రాయల్ లుక్‌లో కనిపించగా, హరిణి ఆరెంజ్ కలర్ లెహంగాను ధరించి తళుక్కుమంది. ఈ జంటని చూసిన వారంతా కూడా చూడముచ్చటగా ఉందంటు-న్నారు. మరి పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అనే దానిపై క్లారిటీ- రావలసి ఉంది. హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి సమాచారం లేనప్పటికీ, ఆమె కూడా టాలీవుడ్ ఇండస్ట్రీక్రి సంబంధించిన వ్యక్తిగానే భావిస్తున్నారు. యాంకర్ విష్ణుప్రియ, సింగర్ నోయల్, స్రవంతి చొక్కారపు, గీతా మాధురి, అరియానా, సన్నీ, జబర్దస్త్ రోహిణి, కరుణ భూషణ్ వంటి పలువురు ఇండస్ట్రీ ప్రముఖులు ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ శుభవార్త బయటకు వచ్చాక, రాహుల్ అభిమానులు సోషల్ మీడియాలో కంగ్రాట్స్ చెబుతున్నారు. గతంలో రాహుల్ సిప్లిగంజ్.. అషూ రెడ్డితో ప్రేమలో ఉన్నారని జోరుగా ప్రచారం సాగింది. ఇప్పుడు వాటన్నింటికి పులిస్టాప్ పడింది. ఇక రాహుల్ ప్రస్తుతం సింగర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. 'మరిపాలే', 'బోనాలే', 'పెడవలే పడితేనా', 'ఊహలు గుసగుసలాడే', 'నాటు- నాటు-' వంటి ఎన్నో హిట్ సాంగ్స్‌తో యువతను అలరిస్తూ వస్తున్నాడు. పర్సనల్ లైఫ్‌లో కూడా గుడ్ న్యూస్ చెప్పి ఫ్యాన్స్‌ని ఖుషీ చేశాడు.



# హీరో సూర్యతో వెంకీ అట్లూరి మూవీ

కొలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం తన 46వ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చుట్టూ ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ అయింది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ నటించనున్నారన్న వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. ఈ రూమర్స్‌పై తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి స్పందిస్తూ.. అనిల్‌కపూర్‌ను మేము ఎప్పుడూ కలవలేదు. ఆయనతో ఫోన్‌లో కూడా మాట్లాడలేదు. కానీ, ఎక్కడి నుంచి ఈ వార్తలు పుట్టుకొచ్చాయో మాకు తెలియదు. ఇలాంటి రూమర్స్‌ను నమ్మకండి. అధికారికంగా మేము చెప్పిన సమాచారాన్నే నమ్మండని స్పష్టం చేశారు. 'సార్' , 'లక్కీ భాస్కర్' సినిమాల తర్వాత వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. ఇందులో మమితాబైజు హీరోయిన్‌గా, అలాగే రవీనా టాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఈ 'సూర్య 46' చిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది. మేకర్స్ ఈ సినిమాను వచ్చే 2026 వేసవిలో విడుదల చేయాలని భావిస్తున్నారు. సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇటీ-వల రిలీజ్ చేసిన సూర్య బర్త్ డే పోస్టర్ కు మంచి స్పందన లభించింది. ఫ్యూర్ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ గా గా వస్తున్న ఈ సినిమాకు ' విశ్వనాథం అండ్ సన్స్' అనే -టైటిల్ ను ఫిక్స్ చేశారట. కథకు తగ్గట్టు- ఈ టైటిల్ పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని అందుకే ఆ -టైటిల్ ను ఫిక్స్ చేసారని సమాచారం.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685